17 వ వసంతంలోకి
సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 1 జనవరి 2024 : పేజీలు 11



## యస్‌ఎన్‌ఆర్ ఫుడ్ కోర్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శంభీపూర్ క్రిష్ణ



దుందిగల్ మేజర్ న్యూస్ : సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రుచికరమైన, ఆహారం అందించి వ్యాపార అభివృఎద్ధి లో ఉన్నతస్థాయికి వెళ్ళాలని కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ కోరారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన యస్.ఎన్.ఆర్ ఫుడ్ కోర్ట్ ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాన్యతమైన ఆహారన్ని ప్రజలకు అందించి వారి మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సోమేష్ యాదవ్ డివిజన్ ప్రెసిడెంట్ లు విజయ్ రామ్ రెడ్డి, రుద్ర అశోక్, వుప్పల భాస్కర్, పోలే శ్రీకాంత్, బౌరంపేట పాక్స్ డైరెక్టర్లు జీతయ్య, శ్రీనివాస్ యాదవ్ స్థానిక నాయకులు, యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలేశుడుగా భక్తకోటికి దర్శనమిస్తూ అనుగ్రహిస్తున్నాడు : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : శ్రీ వేంకటేశ్వరుడు కలియుగ దైవంగా, ఏడుకొండల స్వామిగా, అనాథ నాథుడుగా, ఆర్త జన దీక్షాదక్షుడుగా, అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడుగా, శ్రీనివాసుడుగా అన్నింటికీమించి గోవిందుడుగా కొనియాడబడుచూ కొలువబడుతున్నాడు. పద్మావతీదేవి, అలివేలుమంగ పతిగా, సప్తగిరీశుడుగా, తిరుమలేశుడుగా భక్తకోటికి దర్శనమిస్తూ అనుగ్రహిస్తున్నాడు. కాగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు కుటుంబ సమేతంగా ఆదివారం తిరుమల తిరుపతి శ్రీవెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి కలియుగ ప్రత్యక్ష దైవం. భక్తుల కష్టాలను పోగొట్టడంలోను, భక్తులు కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారంగా కొనియాడ పడుతున్నాడని అన్నారు. ఆ వేంకటేశ్వరుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

## నేడు ఆసిఫ్‌నగర్ సురాజ్ గార్డెన్‌లో శ్రీఅయ్యప్పస్వామి 38వ మహా మండల పడిపూజ కార్యక్రమం



సిటీ బ్యూరో,మేజర్ న్యూస్ః ఆసిఫ్‌నగర్ జీర్రా రోడ్డులోగల సురాజ్ గార్డెన్‌లో శ్రీధర్మా శాస్త్రా అయ్యప్ప భక్త సమాజం ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఆరు గంటలనుంచి శ్రీఅయ్యప్పస్వామి 38వ మండల మహా పడిపూజ కార్యక్రమంను భారీ ఏత్తున నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు గురుస్వామి మల్లేపూల విద్యాసాగర్ స్వామి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.00 గంటలకు శ్రీగణపతి హోమం,ఉదయం 11.00 గంటలకు స్వామివారికి ప్రత్యేక పూజలు,12.00 గంటలకు భజన కార్యక్రమాలు ఉంటాయని,18 మెట్లను వెలిగించి అయ్యప్పస్వామికి సామూహిక హారతి కార్యక్రమాన్ని ప్రసాదాన్ని సమర్పించడం జరుగుతుందన్నారు. చివరగా భక్తులందరికి తీర్థ,ప్రసాదాలు అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆయన చెప్పారు. ప్రతి ఏటా నిర్వహించేవిధంగానే ఈసారికూడ పెద్ద ఏత్తున శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, అయ్యప్పస్వాములు,సివిల్ భక్తులుకూడ పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీఅయ్యప్పస్వామి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## హైదరాబాద్ జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభకాంక్షలు తెలిపిన కలెక్టర్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ జిల్లా ప్రజలందరికి ప్రత్యేకంగా నూనత సంవత్సర శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి ఓ ప్రకటనలో తెలిపారు. 2024వ సంవత్సరం ప్రతి ఒక్కరికి శుభాలను చేకూర్చాలని,ప్రతి కుటుంబంలో ఆనందం వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో సుఖ,సంతోషాలతో ఉండాలని,నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలు,ఆశయాలు,ఆకాంక్షలతో ముందుకు సాగాలన్నారు. మరింత పట్టుదల,కృషితో విజయాలను కైవసం చేసుకోవాలని,నూతన సంవత్సరం ప్రతి ఒక్కరికి గెలుపును అందించే సంవత్సరంగా కావాలని జిల్లా కలెక్టర్ అభిలాషించారు.



### బిజెపి సీనియర్ నేత గోవింద్‌రాఠికి జన్మదినోత్సవ శుభకాంక్షలు తెలిపిన కె.పవన్‌కుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃగోషామహల్ నియోజకవర్గం బి.జె.పి. సీనియర్ నేత గోవింద్ రాఠి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కోఠిలోగల ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో బి.జె.పి. నాంపల్లి నియోజకవర్గం కన్వీనర్ కొల్లూరు పవన్‌కుమార్ ముదిరాజ్ పాల్గొని ప్రత్యేకంగా గోవింద్‌రాఠికి శాలువాకప్పి ఘనంగా సత్కరించి,జన్మదినోత్సవ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు.

### నవ భారత సంఘం నూతన సంవత్సరం క్యాలండర్‌ను ఆవిష్కరించిన బొయిని దర్శన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జియాగూడ ఇమాంపురాలోని కమ్యూనిటీహాల్‌లో నవ భారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో రూపొందించిన సంఘం నూతన సంవత్సరం క్యాలండర్‌ను దుర్గా మాత అమ్మవారి ఆలయంలో ప్రత్యేకంగా పూజ నిర్వహించి,క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బోయిని దర్శన్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడమేగాక,క్యాలండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు వై. యాదయ్య,డి. సంతోష్‌కుమార్,డి. లక్ష్మినారాయణ,జి. వినయ్‌కుమార్. వై. జస్వంత్‌కుమార్.ఎం.మహేష్‌బాబు,జె.కిరణ్‌కుమార్,వి. నర్సింగ్‌రావు,సి.సత్యనారాయణ,ఎం. సురేందర్,ఎం.దర్శన్,ఏ.గౌతమ్,బి.జె.పి. నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో బడుగులు బలపడాలి

### అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃనూతన 2024 సంవత్సరంలో బడుగు బలహీనవర్గాల ప్రజలు ఆర్థికంగా, రాజకీయంగా బలపడాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆకాంక్షించారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయన విశ్వకర్మ లతో పాటు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మారుతున్న సమాజానికి అనుగుణంగా కొంత మేర సామాజికంగా బలపడ్డ బడుగులు రాజకీయంగా,ఆర్థికంగా ఇంకా వెనుకంజలో ఉన్నారని వారి అభ్యున్నతి కోసం ప్రజా సంఘాలు తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా బడగు బలహీనవర్గాల పిల్లలు విద్యావకాశాలను మెరుగు పరుచుకోవాలన్నారు. ప్రభుత్వం అందించే అభివృద్ధి సంక్షేమ పథకాలు అరులైన ప్రతి ఒక్కరికి అందేలా చూడాలన్నారు. పాలక పక్షాలు కూడా బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ప్రత్యేక పథకాలు రూపొందించి వారు ఆర్థికంగా బలపడే విధంగా కృషి చేయాలని ఈ సందర్బంగా జగన్నాదం కోరారు.

## వైద్యశ్రీ అవార్డులు ప్రదానం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : మెగాసిటీ నవ కళావేదిక ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో వైద్యశ్రీ అవార్డులను ప్రదానం చేసారు. డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు(బీసీ కమిషన్),బండప్రకాశ్ ,నిర్వాహకులు అంకెనెపల్లి మల్లికార్జునరావు-వ్యవస్థాపక అధ్యక్షులు, రాఘువ, సాయినాథ్,సాయికుమార్‌లు పాల్గొన్నారు.



కాప్రా, మేజర్‌న్యూస్ : గ్రేటర్ హైదరాబాద్ వైసీపీ నాయకుడు సర్వేపల్లి రవికుమార్ తన జన్మదిన సందర్భంగా ఆదివారం అభిమానుల మధ్య కేక్ కట్ చేశారు. అంతకుముందు ఉదయం కాప్రా చెన్నకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనాధాశ్రమంలో పేదలకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కేపీ రావు సుడిగు మహేందర్ రెడ్డి, పవన్ ,ప్రవీణ్, బసవ రెడ్డి, అయ్యప్ప కృాఎష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు

## శ్రీఫలక్‌నుమా మహాకాళికి పెరిగిన ఆదరణ



శ్రీఫలక్‌నుమా మహాకాళి దేవస్థానంలో భక్తుల సందడి పెరిగింది. కొన్ని సంవత్సరాల క్రితం నిర్మానుష్యంగా ఉండే ఈ ఆలయ ప్రాంగణం నేడు కోలాహలంగా ఉంది. వినీత్‌ముదిరాజ్ అనేభక్తుడు చొరవతో మహంకాళికి నిత్యపూజల సౌకర్యాన్ని అందించాడు.సోషల్‌మీడియా ద్వారా అమ్మవారి విశేషాలను, మహిమలను విస్తృతం ప్రచారం చేసాడు వినీత్.భక్తులు పెరుగుతూ అమ్మవారికీర్తిదశదిశ లా వ్యాపించడంతో వినీత్ ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నాడు. అందరూ వచ్చి అమ్మవారిని దర్శించి తరించాలని ఆయన కోరారు.

**-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

# వాయిస్ స్పీచ్ వర్క్ షాప్



ముషీరాబాద్/రవీంద్ర భారతి –మనిషికి దేవుడిచ్చిన వరం భావవ్యక్తీకరణ.. అలాంటి భావవ్యక్తీకరణకు తోడ్పడేది గాత్రం.మనం రోజూ మాట్లాడే మాటలే అయినా , మాటల్లో మాడ్యులేషన్, పిచ్ ని వాడగలిగితే ఆ మాటలే సరికొత్త గుర్తింపును ఇస్తాయి..రంగం ఏదైనా మీ స్వరమే మీకు బలం★ అంటూ..మీ వాయిస్ కల్చర్ ని తెలిపే వేదికే వాయిస్ స్పీచ్ వర్క్ షాప్.సురభి కళాక్షేత్రమ్ నిర్వహణలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, డి డి ఎం ఎస్, సహకారంతో వాయిస్ స్పీచ్ వర్క్ షాప్ సీజన్ --5 ఈ రోజు డి డి ఎం ఎస్ లిటరసీ హౌస్ వేదికగా ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన డి డి ఎమ్ ఎస్ లిటరసీ హౌస్ చైర్పర్సన్ శ్రీమతి ఉషా కంద గారు మాట్లాడుతూ...వ్యక్తి వ్యక్తిత్వ వికాసానికి మాట తీరు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు.ఇలాంటి శిక్షణా తరగతులు అరుదుగా లభిస్తుంటాయని, అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన మరో అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఖాజా మన్సూర్ పాషా గారు మాట్లాడుతూ....వాయిస్ రంగంలో విస్తృతంగా అవకాశాలు పెరిగాయని, మెరుగైన శిక్షణ మీకు మంచి గుర్తింపుని ఇస్తుందన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న మరో అతిథి డి డి ఎమ్ ఎస్ లిటరసీ హౌస్ డైరెక్టర్ శ్రీమతి కంచర్ల లక్ష్మీ గారు మాట్లాడుతూ..చక్కని మాట తీరుకై మాతృభాష ఎంతో ఉపయోగపడుతుందని, తెలుగు సాహిత్యాన్ని చదవడం వల్ల భాష అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఇలాంటి శిక్షణా తరగతులు ప్రొఫెషనల్ గానే కాకుండా వ్యక్తిగత జీవితానికి ఎంతో తోడ్పడతాయని తెలిపారు. వాయిస్ స్పీచ్ కార్యక్రమ నిర్వాహకులు డాక్టర్ సురభి రమేష్ గారు మాట్లాడుతూ వాయిస్ ఇండస్ట్రీ లో ఉన్న అవకాశాలను దృష్టిలో పెట్టుకుని ఔత్సాహికులను ప్రోత్సహించి వారిలోని ప్రతిభకు మెరుగులు దిద్ది, ధీటైన కళాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే ఈ వాయిస్ స్పీచ్ వర్క్ షాప్ ఉద్దేశ్యమని తెలిపారు. తన ఈ ప్రయత్నానికి తోడ్పాటు అందించిన తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖకు, డి డి ఎం ఎస్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.వాయిస్ స్పీచ్ వర్క్షాప్ 4వ బ్యాచ్ విద్యార్థులకు మరియు ఇటీవల తానా నిర్వహించిన అమ్మ,నాన్న,గురువు శతక పద్యార్చన లో పాల్గొన్నవారికి అతిథుల చేతులమీదుగా సర్టిఫికెట్ ప్రదానోత్సవం జరిగింది.ముఖ్యఅతిథులతో పాటు స్వాతి బొలిశెట్టి( ) జర్నలిస్ట్ శాంతి ఇషాన్(రచయిత) వాయిస్ స్పీచ్ వరాప్ టీం సభ్యులు పాల్గొన్నారు.డిసెంబర్ 29 వ తేదీ నుండి ప్రారంభమైన వాయిస్ స్పీచ్ వర్క్ షాప్ సీసన్ –5 శిక్షణా తరగతులు 30 రోజుల పాటు కొనసాగుతాయి.వాయిస్ ఇండస్ట్రీలో ఉజ్వలమైన కెరీర్ కి బాటలు పరుచుకోవాలనుకుంటున్న ఎంతో మంది ఓత్సాహికులు ఈ వర్క్ షాప్ లో పాల్గొంటున్నారు. ట్రెయినింగ్ లో భాగంగా స్టోరీ టెల్లింగ్, పబ్లిక్ స్పీకింగ్, స్టేజ్ యాంకరింగ్, రేడియో, టీవీ ప్రజెంటేషన్, పాడ్ కాస్టింగ్, న్యూస్ రీడింగ్, డబ్బింగ్ వంటి వివిధ అంశాల్లో ఆయా రంగాలకు చెందిన నిపుణులు శిక్షణనిస్తారు. వాయిస్ వార్మప్ ఎక్సర్ సైజెస్ మొదలుకొని బ్రీతింగ్ టెక్నిక్స్, వోకల్ ఎక్సర్ సైజెస్, మాడ్యులేషన్, ప్రొనౌన్సియేషన్, డిక్షన్ వంటి అంశాల్లో చక్కటి తర్ఫీదునిస్తారు.

## వైవిధ్య కార్యక్రమాల సారథి సుధాకర్ : డా.వకుళా భరణం కృష్ణమోహన్‌రావు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః అత్యున్నత ప్రమాణాలతో వైవిధ్యమైన కార్యక్రమాలను నిర్వహించే సంస్థ ఆకృతి అంటూ ప్రశంసించారు తెలంగాణ రాష్ట్ర బిసి కమీషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు. ఆదివారం సాంస్కృతి సంస్థ సుపథం ఆధ్వర్యంలో హైదర్‌గూడ ఎన్.ఎస్.ఎస్ న్యూస్‌సెంటర్‌లో ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి అధ్యక్షుడు సుధాకర్‌కు ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు ప్రసంగిస్తు విభిన రంగాల దిగ్గజ ప్రముఖులను సత్కరించిన ఆకృతి సుధాకర్‌ను సత్కరించడం కూడా వైవిధ్యంగా ఉందన్నారు. మూస కార్యక్రమాలు కాకుండా ఆకృతి కార్యక్రమం కొత్త దనంతో పాటు హుందాతనం ఉంటుందన్నారు. సన్మాన్యుల ఎంపిక కానీ, అవార్డు గ్రహీతం ఎంపిక కానీ ఎంతో నిబద్దతతో సహజసిద్దంగా విలువల ఆధారంగా ఆకృతి సుధాకర్ చేస్తారన్నారు. సమాజంలో ఎక్కడ మంచి ఉంటుందో అక్కడ గుర్తింపు వస్తుందనే సిద్దాంతాన్ని నమ్మి ఆకృతి సుధాకర్ కార్యక్రమాలు చేస్తున్నారంటూ కొనియాడారు. ఆకృతి సుధాకర్‌కు జరుగుతున్న ఈ సత్కారం మొత్తం కళా రంగానికి సంబందించిన సత్కారంగా భావిస్తున్నామంటు ప్రశంసించారు. గౌరవ అతిధిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కల్వ సుజాతగుప్త మాట్లాడుతూ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కళలకు, కళారూపాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలకు కళలే ప్రతీక అన్నారు. సభకు అధ్యక్షతన వహించిన ఫిక్కి సిఎండి అచ్యుత జగదీష్ చంద్ర మాట్లాడుతూ సుధాకర్ నిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనడం గర్వంగా భావిస్తామన్నారు. జూబ్లి హిల్స్ వాసవి క్లబ్ స్థాపక అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్‌రావు ఆకృతి కార్యక్రమాల విశిష్ట శైలిని సోదాహర నంగా వివరించారు. సభకు మోహనకృష్ణ స్వాగతం పలికారు. పలువురు కళాభిమానులు, మీడియా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సినిమా అవార్డ్స్ వేడుక ఆవశ్యకత ఎంతో ఉంది

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు కృష్ణాదిశేషు పెంటపాటి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃసినిమా ఆటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డ సభ్యులు, వాస్తు నిపుణులు కృష్ణాదిశేషు పెంటపాటి సినిమా అవార్డు వేడుకను వెంటనే నిర్వహించాలని వాటి ఆవశ్యతక గురించి వివరించారు. సామాన్య ప్రజల నుండి విద్యావంతుల వరకు చక్కని వినోదంతో పాటు ఆధ్యాత్మికత, చరిత్ర సందేశాలతో సినిమాలు తీసి ఇటు ప్రేక్షకులకు వినోదాన్ని కాలక్షేపం కావాల్సిన పరిజ్ఞానం ఇస్తు ఇటు ప్రభుత్వానికి కూడా అదాయ వనరులు ఇచ్చే కామధేనువు సినీ పరిశ్రమ అన్నారు. అటువంటి చిత్ర రంగాన్ని గత ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో సినిమా రంగానికి పెద్ద పీట వేసి ప్రోత్సహించే వారని, ఆయా ప్రభుత్వాలు సినిమా రంగాన్ని ఉత్తమ చిత్రాలకు అందులో పని చేసే ప్రతిభ కనపరిచిన వివిధ కళాకారులకు సాంకేతిక నిపుణులకు నంది ఫిల్మ్ అవార్డులు ఇచ్చి ప్రోత్సహించేదని కృష్ణాదిశేషు చెప్పారు. దురదృష్ట వశాత్తు గత ప్రభుత్వం సినిమా రంగాన్ని సుమారు దశాబ్ద కాలం నుంచి నిర్లక్ష్యం చేస్తు వచ్చిందని, ప్రభుత్వం మారినందున ఎన్నో వినూత్న రీతిలో రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రజలకు మేలు చేసే పలు పథకాలు ప్రవేశ పెడుతూ అనతి కాలంలోనే ప్రజల మనస్సులను ఆకర్షిస్తున్న కొత్త ప్రభుత్వం సినిమా రంగానికి కూడా చేయూతనిచ్చి గత వైభవాన్ని తీసుకురావాల్సిన అవసరం, బాధ్యత ఉందని కృష్ణాదిశేషు మంత్రికి వివరించారు. సినిమా రంగాన్ని ప్రోత్సహించే క్రమంలో కాకతీయ తెలుగు ఫిల్మ్ అవార్డ్స్ పేరిట అవార్డులను ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఈ సందర్భంగా కృష్ణాదిశేషు సూచించారు. కాకతీయ తెలుగు ఫిల్మ్ అవార్డు పేరు సముచితంగా ఉంటుందని ఇది తన సూచన మాత్రమేనని ఆయన తెలిపారు. స్పందించిన మంత్రి వెంకట్‌రెడ్డి అవార్డ్స్ విషయంలో త్వరలో నిర్ణయం తీసుకుంటామని అదే విధంగా అవార్డుల పేరు విషయం దృష్టిలో పెట్టుకుంటామని చెప్పినట్లు కృష్ణాదిశేషు తెలిపారు.

# రికార్డులోకి బాలలు



శ్రీకళాఅనిత కూచిపూడి నృత్యాలయ కళాక్షేత్రం నాట్యగురు దుంపేటి అనిత ,శిష్యులు గిన్నీస్ బుక్‌లో చోటుదక్కించుకున్నారు.నిత్విశ్రీ, దరహాసిని, త్రక్షయ,హారిక, సాయి మాన్విత ,సిరిచందన, ఇందులేఖలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భీమారాం,గోపాలపురం(హన్మంకొండ లోని రెండు బ్రాంచీలు) శిష్యులు పాల్గొన్నారు.గచ్చిబౌలిలో ఈ బాలలు తమ ప్రదర్శన ఇచ్చారు. **–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**



**సత్కారం** ః త్యాగరాయగానసభలో కళానిలయం సంస్థ ఆధ్వర్యంలో పలు రంగాల్లో ప్రతిభావంతులైన మహిళలను సత్కరించారు.లలిత సంగీత గాయని హైమవతి భీమన్న (భీమన్నసాహితీనిధి వ్యవస్థాపకురాలు),కళానిలయం వ్యవస్థాపకలు ఏ.సురేందర్,పుష్పలతలు పాల్గొన్నారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## గోల్కొండలోని ఓవైసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో బాక్సింగ్ సర్టిఫికేట్‌ను అందజేసిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండలోగల ఓవైసీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం నిర్వహించిన బాక్సింగ్ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్ ప్రత్యేకంగా సర్టిఫికేట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు,పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చంద్ర కళా వేదికపై ఆహుతులను అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రవచన సప్తాహం కార్యక్రమంలో భాగంగా చివరిరోజు వారాహి డాన్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది. అకాడమీ నిర్వాహకులు ఆదిలక్ష్మి పర్యవేక్షణలో ఎన్జీఓస్‌కాలనీలోని శ్రీ చంద్రకళా వేదికపై జరిగిన ఆ ప్రదర్శన జనరంజకంగా జరిగింది. చిన్నారుల నృత్యప్రదర్శనను తిలకించిన కాలనీల వాసులు చిన్నారులను ప్రశంసించారు. వనస్థలిపురం భక్త సమాజం ఆధ్వర్యంలో విద్యార్దులకు ప్రశంసా సర్టిఫికెట్లు అందజేసి ఆకాడమీ నిర్వాహకురాలు ఆదిలక్ష్మిని సన్మానించినట్లు వనస్థలిపురం భక్త సమాజం అధ్యక్షులు సి.హెచ్.వి.ఆర్.కె మూర్తి తెలియజేశారు.

# మీ సహకారానికి ధన్యవాదాలు

- సామాజిక స్పృహతో ముందుకు సాగుతాం
- ప్రజల సమస్యలపై పోరాడుతాం
- రాష్ట్ర ప్రజల కోసం, ప్రగతి కోసం కృషి కృషి చేస్తుంది
- ఆదర్శ సమాజం కోసం కృషి చేస్తుంది
- నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నాను
- రాజనీతి స్ట్రాటజీస్ అధినేత రజనీకాంత్ ఎర్రబెల్లి



హైదరాబాద్, మేజర్ న్యూస్: సమస మాజ స్థాపన కోసం, వ్యవస్థలో నెలకొన్న అసమానతలను రూపుమాపి ఆదర్శ సమాజాన్ని నెలకొల్పేడమే రాజనీతి స్ట్రాటజీస్ ముఖ్య ఉద్దేశమని ఆ సంస్థ వ్యవస్థాపక అధినేత రజనీకాంత్ ఎర్రబెల్లి తెలిపారు.

RĀSTRA Raajneethi Strategies

సమాజంలో నెలకొన్న అవినీతి, అక్రమాలను అసంబద్ధత వ్యవస్థను నిర్మూలించాలన్న సదుద్దేశంతో తాము రాజనీతి స్ట్రాటజీ సంస్థను నెలకొల్పామని తెలిపారు. ఏడాది తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు ఉండడం, గతంలో కరోనా లాంటి సంఘటనలు నెలకొనడంతో గత కొన్ని సంవత్సరాలుగా నాకు, అలాగే నా సంస్థ అయిన రాజనీతి స్ట్రాటజీస్ (రాష్ట్ర) సోషల్ పోస్ట్ యూట్యూబ్ చానళ్ల కి నాకు అవసరం అయినప్పుడల్లా మీరు ఏదో ఒక విధంగా సహాయపడుతూనే ఉన్నారు. మీ అభిమానం వెలకట్టలేనిదన్నారు. మీ యొక్క సహాయ సహకారాల వల్ల నేను ఇంతదూరం రాగలిగాను. ఇంకా మనమందరం కలిసి ఏంతో ముందుకెళ్లాల్సింది ఉందని, తన సమయాభావం వల్ల మిమ్మల్ని గత సంవత్సరంలో కలవలేక పోయాను. ఈ జనవరి నూతన సంవత్సరం ప్రారంభం అలాగే నా పుట్టిన రోజు కూడా ఉంది. ఈ సందర్భంగా మిమ్మల్ని అందరినీ కలవాలి అని నిర్ణయించుకుని గెట్ టూ గెదర్ పార్టీని మన హైదరాబాద్ హెడ్ ఆఫీసులో ఆరెంజ్ చేయడం జరిగింది. మనం అందరం కలుద్దాం భవిష్యత్ కార్యాచరణ పై మాట్లాడు కుందాం అలాగే కలిసి భోజనం చేద్దాం. కావునా మీరు, మీ స్నేహితులు, మీ కుటుంబసభ్యులందరూ హాజరు కావాల్సిందిగా సాదరంగా ఆహ్వానిస్తున్నాను. అదేవిధంగా గడిచిన సంవత్సరానికి ఘనంగా వీడ్కోలు పలుకుతూ పరుగులేదుతూ వస్తున్న సంవత్సరానికి ఘన స్వాగతం పలుకుతూ మీకు, మీ కుటుంబ సభ్యులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

# ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

## హన్మంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్: పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామని, అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా పార్టీ శ్రేణులంతా సమిష్టిగా కృషి చేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సూచించారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ మల్లారెడ్డి నగర్, ద్వారకానగర్, మహాదేవపురం వాసులు కృష్ణా రెడ్డి, దేవేందర్ రెడ్డి వారి మిత్ర బృందం 100 మంది రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంతిరెడ్డి పున్నారెడ్డి, నర్సింగరావు, దరువు అంజన్న, నర్సింహారెడ్డి, రాజేందర్ రెడ్డి, విజయ్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'శ్రీశ్యామగాయత్రి మ్యూజిక్ అకాడమీ'10వ వార్షికోత్సవం

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : డైరెక్టర్ చిల్లా శివపార్వతి 'శ్రీశ్యామగాయత్రి మ్యూజిక్ అకాడమీ' (సికింద్రాబాద్,సఫిల్‌గూడ, అల్వాల్) 10వ వార్షికోత్సవ వేడుకలు త్యాగరాయగానసభలో ఘనంగా నిర్వహించారు.ప్రముఖ సినీ నేపథ్యగాయని గాయత్రి నారాయణన్‌కు 'సుస్వర మంజరి'బిరుదు ప్రదానం చేసారు.ఎస్‌కే మీరా రచయిత, ఎస్ కే మస్తాన్‌బీ దంపతులను సత్కరించారు.జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ చైర్మెన్ గుదిబండి వెంకటరెడ్డి ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేసారు.శశికళాస్వామి,దివాకర్ల సురేఖామూర్తి, గాయత్రినారాయణ,రామసుబ్రహ్మణ్యం,చిల్లా శివపార్వతి,శిష్యబృందంచే సినీసంగీత విభావరిని నిర్వహించారు. ఓలేటిపార్వతీశం, చిల్లా రాజశేఖర్‌రెడ్డి,చింతలపూడి త్రినాథరావు,నడిమింటి గణపతి,బృందావనం సుబ్రహ్మణ్యం,సంతోశ్,డా. విజయ్‌కుమార్, టి.మోహన్,దర్శన్,రాజేశ్వర్‌లు



అతిథులుగా పాల్గొన్నారు.డైరెక్టర్ చిల్లా శివపార్వతి,ప్రతినిధులు- చేపూరి లక్ష్మి, డి.మేఘన,శాంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.బేబి శేషభట్టార్, అరోహశరణ్యలచే నిర్వహించిన కూచిపూడి నృత్యప్రదర్శనలు అలరించాయి.

# ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : సచివాలయంలో రాష్ట్ర తెలంగాణ ఐటీ శాఖ మంత్రి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి దుద్దిల్ల శ్రీధర్ బాబును ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆరు గ్యారెంటీలు, రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లకు సంబంధించి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని సమస్యలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 'నీరజ హరిప్రభల' సాహిత్యం ఆవిష్కరణ



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : నీరజ హరిప్రభ రచించిన సాహిత్యపుస్తకాల ఆవిష్కరణ సభ రవీంద్రభారతిలో ఆత్మీయంగా నిర్వహించారు.స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న వంశీ ఆర్ట్‌థియేటర్స్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. నీరజ కథాకదంబం(కథాసంపుటి), ఊహల అల్లికలు(కవితాసంపుటి)పుస్తకాల ఆవిష్కరణ జరిగింది. 'వంశీ'రామరాజుతో పాటు డా.వోలేటి పార్వతీశం, అయ్యగారి శ్యామసుందరం, డా.సుద్దాల అశోక్‌తేజ,ఓరుగంటి ఆనందమోహన్,ఎల్.శివన్నారాయణ దంపతులు,జ్యోతి వలభోజు,డా.తెన్నేటి సుధాదేవి,శైలజ సుంకరపల్లి-అతిథులుగా పాల్గొన్నారు. మాధురీకృష్ణ(అమెరికా)చే అన్నమాచార్య సంకీర్తనల గానం జరిగింది.

# సంద శ్రీదేవికి డాక్టరేట్



హయత్ నగర్ మేజర్ న్యూస్: పరిశోధనా రంగంలో పీహెచ్డీ పూర్తి డాక్టరేట్ సాధించారు సంద శ్రీదేవి. హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఏ పూర్తి చేసి టీచింగ్ రంగంలో తాత్కాలిక ఉద్యోగం చేస్తూ పొలిటికల్ సైన్స్ లెక్చరర్ డా.జాహెదా భేగం ప్రోత్సాహంతో పీహెచ్డీ పరీక్ష రాసి ప్రొఫెసర్ సంపత్ కుమార్ మార్గదర్శకత్వంతో పరిశోధనలో భాగంగా దుబాయ్ లో జరిగిన సదస్సులో పాల్గొని మెప్పు పొందారు. కష్టపడి డాక్టరేట్ పట్టా సాధించిన శ్రీదేవి ఈ తరం విద్యార్థులకు స్పూర్తిగా నిలిచిందని పలువురు అభినందించారు.

# ఓసీ వచ్చిన తర్వాత రోడ్డు హద్దులను మారుస్తున్నారు

**- జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి**



హయత్ నగర్ మేజర్ న్యూస్: మన్సూరాబాద్ డివిజన్ హయత్ నగర్ ప్రియదర్శిని కాలనీ ఫేస్-1 రోడ్ నెంబర్ -6 లో ఆదివారం జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి, కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి రోడ్డు సమస్యను పరివేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో ఉన్న పలు కాలనీల్లో నూతనంగా నిర్మిస్తున్న అపార్ట్మెంట్ భవనాలకు ఓసీ వచ్చిన తర్వాత రోడ్ల హద్దులను మార్చుతూ జీహెచ్ఎంసీ అధికారుల ప్రోద్బలంతో, నిర్లక్ష్యంతో రోడ్డుపైకి ప్రహరీ గోడలను నిర్మిస్తున్నారాన్నారు. కాలనీ వారు ఇచ్చిన సమాచారం ప్రకారం అపార్ట్మెంట్ నిర్మాణం కొరకు 30 ఫీట్స్ రోడ్డు అని చూయిస్తూ ఓసీ వచ్చిన తర్వాత రోడ్డును 26 ఫీట్స్ గా మార్చేసి రోడ్డుపైకి ప్రహరీ గోడల నిర్మిస్తూ కాలనీ రోడ్లను కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. కాలనీ సంక్షేమ సభ్యులు తెలియజేసిన కబ్జాకు గురి అవుతున్న రోడ్ సమ్యసను సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులతో మాట్లాడి, తన శాయశక్తులతో సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎవరైనా డివిజన్ లో ఇలాంటి చర్యలు చేపడితే రోడ్లను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సభ్యులు మధుసూదన్ రెడ్డి, జీ.లింగస్వామి, శ్రీనివాసులు, సత్యనారాయణ రెడ్డి, సురేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, వెంకటాచారి, శంకర్ రెడ్డి, బీజేపీ నాయకులు సంపత్ గౌడ్, శ్రీధర్ గౌడ్, కడారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సంవత్సరం వేళ... తనిఖీల్లో పట్టుబడిన 9 కేజీల ఎండు గంజాయి



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఒరిస్సా నుంచి ఎండు గంజాయి తెచ్చి సంవత్సర కాలంగా హైదరాబాద్లో అమ్ముతున్న ముఠా సభ్యులను వలపన్ని పట్టుకున్న నారాయణగూడా ఎక్సైజ్ స్టేషన్ ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ ఎండి. ఖాజా మోయినుద్దిన్,ఇతర ఎక్సైజ్ పోలీస్ అధికారులు.తెలిసిన విశ్వసనీయ సమాచారం ప్రకారం... కమీషనర్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శాస్త్రీ ఆదేశాను సారం జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి, సికింద్రాబాద్ పవన్కుమార్ ,అసిస్టెంట్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండ్ ఎన్.శ్రీనివాస్ పర్యవేక్షణలో సిబిఎస్ క్రాస్ రోడ్లో తనిఖీలు చేపట్టారు. కొత్త సంవత్సర వేళ ... శనివారం తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో ముమ్మరంగా చేపట్టిన ఈ తనిఖీల్లో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనానం పై అనుమానస్పదంగా వెళ్తున్న విషయాన్ని గుర్తించారు. వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా సీటు క్రింద బ్రౌన్ కలర్ టేపుతో ఉన్న మూడు ప్యాకెట్లు ,రెండు సెల్ఫోన్లను కనుగొన్నారు. ప్యాకెట్లను బయటకు తీసి పరిశీలించగా వాటిల్లో 9 కిలోల ఎండు గంజాయిని గుర్తించారు.పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను అధికారులుగా విచారించగా .... ఒరిస్సా రాష్ట్రంలోని మల్కాన్గిరి జల్లా కు చెందిన ఏ 1 – మానష్ కంటి బిస్వాస్ తండ్రి రంజిత్ బిస్వాస్, ఏ 2 – బలరాం మండల్ తండ్రి దుఖేరాం మండల్గా తెలిసిందన్నారు.తాము సంవత్సర కాలంగా ఈ అక్రమ వ్యాపారం చేస్తున్నట్లుగా ఒప్పుకున్నారు.తమ రాష్ట్రం నుంచి ఎండు గంజాయిని ఛౌకగా కెజి గంజాయి రూ.3 వేలకు తెచ్చి నగరంలో అక్రమంగా రూ.8 వేలకు అమ్ముతున్నామని వెల్లడించారు. వివరాలను నమోదు చేసుకున్న అధికారులు ఎన్డిపిఎస్ యాక్ట్ – 1985 ప్రకారం గంజాయి స్మగ్లింగ్ నేరం కనుక, వెంటనే వారి పై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్ ఎండి.ఖాజామోహినుద్దిన్ పేర్కోన్నారు.అక్రమంగా గంజాయి సరఫరా చేస్తే , ఎంతటి వారైనా చట్టరీత్యా చర్యలు ఉంటాయని ఈసందర్భంగా హెచ్చ రించారు.ఈ తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్ఐ ఎం.శివకృష్ణ,హెడ్కానిస్టేబుల్ సిహెచ్. కొండల్రావు,కానిస్టేబుల్స్ కె.సంజయ్,ఎం.కుమార్,ఇతర స్టేషన్ సిబ్బంది పాల్గోన్నారు.

## శ్రీమహంకాళి అమ్మవారి దేవాలయంలో ఘనంగా శ్రీఅయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమం

సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃజియాగూడ కుర్మబస్తీ సమీపంలోగల చారిత్రాత్మకమైన శ్రీమహంకాళి అమ్మవారి దేవాలయంలో కోయల్కార్ బబ్లూ గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీఅయ్యప్పస్వామి మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 18మెట్ల పడిని విభిన్న రకాల పూలతో అందంగా తీర్చిదిద్దారు. జియాగూడ భజన మండలి తరపున భక్తి గీతాలపాన,భజన సంకీర్తనలతో మహంకాళి అమ్మవారి ఆలయ ప్రాంగణం దద్దరిల్లిపోయింది. అదేవిధంగా అయ్యప్పస్వాములుసైతం ఎంతో భక్తితో భజన గీతాలు పాడుతూ భక్తితన్మయత్వంలో మునిగిపోయారు. ఈ కార్యక్రమానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి డా. భగవంత్రావు,బి.జె.పి. సీనియర్ సుదర్శన్ ముదిరాజ్,మహంకాళి ఆలయ కమిటీ చైర్మన్ గౌడుగు ఆంజనేయులు ముదిరాజ్ తదితరులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వాములకు అల్పహారం,భక్తులకు తీర్థ,ప్రసాదాలతోపాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి కోయల్కార్ బబ్లూ స్వామి ప్రత్యేకంగా గురుస్వామి రాంమోహన్ స్వామిని, భగవంత్ రావును, సుదర్శన్ను,భజన గాయకులు ఎస్.నాగేష్,దశరథ్ గురుస్వాములను ఘనంగా సత్కరించారు.



# మండవ ప్రభాకరరావుకు గౌరవ డాక్టరేట్




హైదరాబాద్ మేజర్ న్యూస్ ప్రతినిధి : నూజివీడు సీడ్స్ లిమిటెడ్ అధినేత మండవ ప్రభాకరరావుకు మరో విశిష్ట గుర్తింపు లభించింది. కాన్పూర్లోని చంద్రశేఖర్ ఆజాద్ యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీ ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.ఉత్తరప్రదేశ్ గవర్నర్, యూనివర్సిటీ ఛాన్సలర్ అయిన ఆనందిబెన్ పటేల్ చేతుల మీదుగా ఆయన ఈ డాక్టరేట్ అందుకున్నారు. వ్యవసాయ రంగానికి మండవ ప్రభాకరరావు అందించిన విశిష్ట సేవలు, ఆయన నిబద్ధత, నాయకత్వ లక్షణాలకు గుర్తింపుగా ఈ ప్రతిష్ఠాత్మక డాక్టరేట్ అందించారు. మండవ ప్రభాకరరావు ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు జిల్లాకు చెందిన ప్రముఖ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు.ఆయన బెనారస్ హిందూ యూనివర్సిటీకి చెందిన స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ పూర్వ విద్యార్థి. బీఎస్సీ

**▶▶ ప్రదానం చేసిన కాన్పూర్ యూనివర్సిటీ**

**▶▶ ఉత్తరప్రదేశ్ గవర్నర్ చేతుల మీదుగా అందజేత**

(అగ్రికల్చర్)లో యూనివర్సిటీలో రెండో ర్యాంకు, ఎంఎస్సీ (అగ్రికల్చర్)లో మొదటిర్యాంకు సాధించారు. పోస్టు గ్రాడ్యుయేషన్లో స్వర్ణపతకం, మెరిట్ స్కాలర్షిప్ సాధించారు.1973లో తన తండ్రి స్థాపించిన నూజివీడు సీడ్స్ లిమిటెడ్ (ఎన్ఎస్ఎల్) పగ్గాలను 1982లో చేపట్టారు. అక్కడి నుంచి ఎన్ఎస్ఎల్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ను దినదినాభివృద్ధి చెందించారు. ప్రస్తుతం ఆ సంస్థ నుంచి విత్తనాలు,వస్త్రాలు,మౌలిక సదుపాయాలు, పునరుత్పాదక విద్యుత్తు లాంటి పలు వ్యాపారాలున్నాయి. ప్రభాకరరావు వివిధ పారిశ్రామిక సంఘాలలో చురుగ్గా పాల్గొంటారు. నేషనల్ సీడ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఎఐ) వ్యవస్థాపక సభ్యుడు, అధ్యక్షుడు; ఇండియన్ షుగర్ అండ్ బయో ఎనర్జీ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ (ఐఎస్ఎంఏ) అధ్యక్షుడు. ఐసీఏఆర్ నేషనల్ అగ్రికల్చరల్ ఎడ్యుకేషన్ అక్రెడిటేషన్ బోర్డు (ఎన్ఏఈఏబీ) సభ్యుడు. చైర్మన్, ఫిక్కీ – ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్; మొక్కల వంగడాల పరిరక్షణ, రైతు హక్కుల అథారిటీ (పిపివిఎఫ్ఆర్ అథారిటీ), కాటన్ అడ్వైజరీ బోర్డు, జౌళి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం; టెక్స్ టైల్స్ కమిటీ, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్ టైల్స్, భారత ప్రభుత్వం; ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ వంటి అనేక ప్రభుత్వ సంస్థలలో సభ్యుడు. ప్రభాకరరావు అందించిన సేవలకు గాను పలు జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందాయి. వాటిలో డి.ఎస్.ఐ.ఆర్ 2002 నుంచి బెస్ట్ ఇన్–హౌస్ ఆర్ అండ్ డి నేషనల్ అవార్డు, 2007 లో బెస్ట్ విండ్ ఫామ్ అవార్డు, 2008 నుంచి 2015 వరకు బయో–అగ్రి కంపెనీ, అగ్రికల్చర్ లీడర్షిప్ అవార్డు 2009, ఇంటర్నేషనల్ సీఈఓ క్లబ్ అవార్డు 2009, ఏబిఎస్ఏ 2023 నుంచి జీవన సాఫల్య అవార్డు లాంటివి ఉన్నాయి. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) కార్యక్రమాలను నిర్వహించడంలో ప్రభాకరరావు ఎప్పుడూ ముందుంటారు. విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయ ఉత్పాదకత కార్యక్రమాలు తదితర రంగాలలో తోడ్పడటం ద్వారా గ్రామీణ భారతదేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్న మండవ ఫౌండేషన్ అనే చారిటబుల్ ట్రస్టును స్థాపించారు.

## నగర డిప్యూటీ మేయర్ను కలిసిన హనుమాన్ నగర్ నూతన కమిటీ సభ్యులు



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):తార్నాక లోని హనుమాన్ నగర్ కాలనీ నూతనంగా ఏర్పడ్డ కమిటీ సభ్యులు ఈరోజు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి , బీ ఆర్ ఎస్ కార్మిక విభాగ అధ్యక్షుడు మోతె శోభన్ రెడ్డి లను తమ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా హనుమాన్ నగర్ కాలనీ అభివృద్ధికై కమిటీ సభ్యులు పలు సమస్యలను డిప్యూటీ మేయర్ దృష్టికి తీసుకొచ్చారు, డిప్యూటీ మేయర్ స్పందిస్తూ వారి సమస్యలను తక్షణమే అధికారులతో మాట్లాడి పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ కమ్యూనిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల మహా పాదయాత్రను పూర్తిచేసిన.. వెల్డింగ్ శ్రీనివాస్కు సన్మానం



కాప్రా,మేజర్ న్యూస్:కుషాయిగూడ నుండి కేరళ రాష్ట్రంలోని శబరిమల క్షేత్రానికి కాలినడకగా (మహా పాదయాత్ర) వెళ్లి వచ్చిన... చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ సోనియా గాంధీ నగర్ కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ (వెల్డింగ్ శ్రీను) ను అయ్యప్ప స్వాములు ఘనంగా సన్మానించారు. ఆదివారం కమలానగర్లోని అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద వెల్డింగ్ శీనును మాల ధారణలో ఉన్న పలువురు అయ్యప్ప స్వాములు... శాలువాతో సత్కరించి గౌరవించారు. నవంబర్ 18వ తేదీన సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ నుంచి నడకను ప్రారంభించి... 38 రోజులు నడకను సాగించి ... శబరిమలై చేరుకుని అయ్యప్ప స్వామిని దర్శించుకున్నట్లు శ్రీనివాస్ తెలిపారు. అయ్యప్ప స్వామిని కాలినడకన వచ్చి దర్శించుకుంటాననే దృఢ సంకల్పంతో పాదయాత్రను చేపట్టినట్లు ఆయన తెలిపారు. అయ్యప్ప ఆశీర్వాదంతో ఆ సంకల్పం కూడా తీరిందని వివరించారు. ఈ సందర్భంగా పలువురు స్వాములు అయ్యప్ప నామస్మరణలు చేస్తూ... భజనలు చేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు సంతోష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ సంక్షేమ సంఘం కేలండర్ ఆవిష్కరణ



కాప్రా,మేజర్ న్యూస్:కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమైనదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. కాప్రా శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ అసోసియేషన్ కేలండర్ ను ఆదివారం ఉదయం ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక కాలనీలలో నెలకొని ఉన్న సమస్యలు తన దృష్టికి తెస్తే వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. కాలనీ సంక్షేమ సంఘాలు సేవా దృక్పథంతో పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు బిఆర్ఎస్ పార్టీ స్థానిక నేత నవీన్ గౌడ్, శ్రీ శ్రీనివాస కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు చంద్రమౌళి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి అసోసియేషన్ నాయకులు టాగూర్, కృష్ణారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శంకర్రావు, ఇంద్రారెడ్డి తో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

# నాగోల్‌లో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2023 ప్రారంభం





హయత్ నగర్ మేజర్ న్యూస్: నాగోల్ డివిజన్లో న్యూ నాగోల్ లోని ఆర్ త్రీ బ్యాడ్మింటన్ స్టేడియంలో బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 2023ని హైకోర్టు జడ్జి సురేందర్ తో కలిసి అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈ టోర్నమెంట్లో 100 మంది బ్యాడ్మింటన్ క్రీడాకారులు పాల్గొనగా, 30, 35, 40, 45, 50 ప్లస్ ఏజ్ లిమిట్ తో క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైకోర్టు జడ్జి సురేందర్ మాట్లాడుతూ బ్యాడ్మింటన్ అనేది ప్రతి ఒక్కరికి ఈజీగా ఆడే ఆట, ఆరోగ్యపరంగా ఆటలు గాని ఫిజికల్ ఎక్సర్సైజ్ ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు. అనంతరం ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ క్రీడలు అనేవి మానసిక ఉల్లాసానికి దోహదపడుతాయని, ప్రతి ఒక్కరూ శారీరకంగా వ్యాయామం తప్పనిసరిగా ఉండాలన్నారు. గెలువు, ఓటమిలు ముఖ్యం కాదు టోర్నమెంట్లో ఆడడమే ముఖ్యంగా క్రీడాకారులు భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ త్రి స్టేడియం నిర్వాహకులు రఘు, రమేష్, రాఘవేందర్, వెంకటేష్ గుప్తా, మోహన్ సాయి రెడ్డి, అడ్వకేట్ జగదీష్, చైతన్యపురి సీఐ, క్రీడాకారులు పాల్గొన్నారు

# నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



హయత్ నగర్ మేజర్ న్యూస్: ఎల్బీ నగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, మహిళలకు, అభిమానులకు, మీడియా మిత్రులకు ఎల్బీ నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ కొత్త సంవత్సరం 2024 ప్రజలు అందరు కూడా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఎలాంటి కోపతాపాలకు పోకుండా శాంతియుతంగా ప్రేమను పంచుకోవాలన్నారు. రాబోయే రోజుల్లో ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ అభివృద్ధి పథంలో తీసుకొనిపోయే భాగంలో మీరు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు. నిరంతరం ఎల్.బి.నగర్ అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్న అని తెలిపారు. మిగిలిపోయిన పనులు అన్ని రాబోయే రోజుల్లో కొత్త ప్రభుత్వం చేస్తుందని ఆశిద్దామన్నారు. దానికి కావాల్సిన కృషి, ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో నాగోల్ బండ్లగూడలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి నూతన ఫ్లై ఓవర్ కు ఈ సంవత్సరం శ్రీకారం చుట్టాలని ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.

# ప్రైవేట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ధనలక్ష్మి నియామకం

## నియామక పత్రాన్ని అందజేసిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రైవేటు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ధనలక్ష్మినీ నియమిస్తున్నట్లు సంఘం వ్యవస్థాపకాధ్యక్షులు గంధం రాములు తెలిపారు. ప్రైవేటు ఉద్యోగులకు ధనలక్ష్మి చేస్తున్న సేవలను గుర్తిస్తూ వారిని సెంట్రల్ కమిటీ లోకి తీసుకొని రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో ధనలక్ష్మి కి నియామక పత్రంను గంధం రాములు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా సెంట్రల్ కమిటీ లో చోటు కల్పించిన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులుగంధం రాములు, సంఘం గౌరవాధ్యక్షులు మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రైవేట్ రంగంలో పనిచేస్తున్న ప్రైవేటు ఉద్యోగుల సంక్షేమం కోసం హక్కుల కోసం నిరంతరం పాటు పడుతానని అన్నారు. వారికి రావలసిన ఈఎస్ఐ , పీఎఫ్, కనీస వేతనాలు అందించే విధంగా, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రైవేటు ఉద్యోగులందరూ తమ సంఘంలో చేరాలని ఆమె పిలువునిచ్చారు.

# నేనున్నానంటూ.. స్థానిక సమస్యలను పరిష్కరిస్తున్న కె.పి. విశాల్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజలకు ఎప్పుడు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేనున్నానంటూ స్పందించి, వారి సమస్యలను పరిష్కరిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ నిరంతరం కృషి చేస్తున్నారు. ఆదివారం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని, రాజీవ్ గృహకల్పలో వారానికి రెండు రోజులు మాత్రమే మంచినీరు వస్తుంది, అది కూడా ఒక గంట సేపు మాత్రమే వస్తున్నందున తీవ్రమైన నీటి ఎద్దడి ఎదుర్కొంటున్నామని, తమకు నీటి సౌకర్యం కల్పించామని, బ్లాక్ నెంబర్ 62,63,65 వాసులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ ని కోరగా, విశాల్ వెంటనే స్పందించి నీటి కష్టాలను తీర్చడానికి, యువ నేస్తం ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో నీటిబోర్ ను వేయించారు. ఈ నీటి బోరును ప్రజల ఆహ్వానం మేరకు ముఖ్యఅతి థిగా యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ విచ్చేసి ప్రారంభించారు. గతంలో రాజీవ్ గృహకల్పలో బ్లాక్ నెంబర్ 64, 71 వాసులు, నీటి ఎద్దడితో అల్లాడుతుండగా, వారి యొక్క విన్నపం మేరకు, వారికి కూడా యువ నేస్తం ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో బోర్న్ వేయించి, వారు ఎదుర్కొంటున్నటువంటి నీటి కష్టాలను తీర్చడం జరిగింది. రోడ్డును వేయించమని, మంచినీటి కొరతను తీర్చమని రాజీవ్ గృహకల్ప బ్లాక్ వాసులు విశాల్ ని కోరగా, విశాల్ వెంటనే స్పందించి, వాటర్ వర్క్స జి.యం. శ్రీధర్ రెడ్డితో, ఎ.ఇ.అనూషలతో, కుత్బుల్లాపూర్ సర్కిల్ 25 డి.ఇ.పాపమ్మతో, ఎ.ఇ.సురేందర్ నాయక్ తో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. వారు సానుకూలంగా స్పందించి సమస్యలను త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గృహకల్ప బ్లాక్ నెంబర్ 62,63, 65 వాసులు విశాల్ ని పూలమాల, శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో రామాంజి, దశరథ్, అరుణ, నరేష్, సంగీత, శ్రీనివాసులు, రమణ, నా యుడు, మౌనిక, అనంతలక్ష్మి, దేవి, రమాదేవి, భానుమతి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగా నియమించబడిన శ్రీధర్ బాబుకు అభినందనలు నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రిగా నియమించబడిన రాష్ట్ర తెలంగాణ రాష్ట్ర సమాచార, సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును ఆదివారం రంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకులతో పాటు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసారు. జిల్లాలో చేపట్టవలసిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించినట్లు భూపతి రెడ్డి తెలిపారు.

# అయోధ్య అక్షింతల పంపిణీ





హయత్ నగర్ మేజర్ న్యూస్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, విశ్వహిందూ పరిషత్, పలు హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం హయత్ నగర్ అయ్యప్ప దేవాలయం వద్ద అయోధ్య అక్షింతల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.

# అన్నా మధుసూదన్‌రావుకు సత్కారం



అన్నామధుసూదన్‌రావును ఘంటసాల ఆర్ట్స్ అకాడమీ ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది. అన్నామధుసూదన్‌రావుతో పాటు ,పి.నాగేశ్వరరావు,ప్రణీత చంద్ర, అకాడమీ గాయనీ గాయకులు ఈ కార్యక్రమంలో పాటలను పాడారు. అశ్వనీసుబ్బారావు, పీవీరంగారావు,జగదీశ్వర్,శరత్‌చంద్రలు అతిథులుగా పాల్గొన్నారు. ఘంటసాల సంగీత కళాశాల ఇంట్నేసినల్‌కు అన్నామధుసూదన్‌రావును అధ్యక్షునిగా ఈ కార్యక్రమంలో ఎన్నికయాయరు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళకోసం వినతి



కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రజల విన్నపాలు వింటున్న నేతల ఆహ్వానంపై జిల్లాల నుండి కూడా మంచి స్పందన వస్తుంది. హుజూర్‌నగర్ నియోజకవర్గం(సూర్యాపేట జిల్లా)లోని నేరేడుచర్ల నుండి డబల్‌బెడ్రూం ఇళ్ళకోసం.ప్రభుత్వస్థలాల్లోపేదల ఇళ్ళు నిర్మించాలని కోరుతూ నగరానికి వచ్చారు. కాంగ్రెస్‌కు సంఘీభావంగా ఉన్న తెలంగాన జనసమితి అధినేత ప్రొఫెసర్ కోదండరాంను కలిసారు. వినతి పత్రం అందజేసారు .కరుణాకర్,మాలాబి,పల్లమ్మ, సుగుణ.ఎం తదితరులు ప్రొ.కోదండరాంకు డబుల్ బెడ్రూం ఇళ్లు కావాలంటూ వినతిపత్రం అందించారు.

**–ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

## నేటినుంచి బేగంబజార్ సమీపంలోగల శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్‌లో శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన యజ్ఞం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బేగంబజార్ ధర్తీమాత దేవాలయం మార్వాడి హిందీ విద్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్ ఖాకీ అఖాడా ప్రాంగణంలో జనవరి 1వ తేదినుంచి జనవరి,7వ తేదివరకు తన ప్రియ శిష్యుడు బాల్ యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్‌చేత "అమృత్ మహోత్సవ్ – శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహయజ్ఞం" ప్రవచనాల బోధన కార్యక్రమాన్ని మఠం తరపున పెద్ద ఏత్తున నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు మఠం నిర్వాహకులు శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్ తెలిపారు. జనవరి,1వ తేదిన ఉదయం 8.00 గంటలకు భక్తులచే బాల్‌కిషన్‌లాల్ మందిరంనుంచి దివ్య శోభ యాత్ర ప్రారంభం అయి అక్కడినుంచి పురవీధులగుండా జగన్నాథ్ మఠం వరకు సామూహిక దివ్య శోభ యాత్రను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహయజ్ఞం కార్యక్రమం ప్రతి రోజు మధ్యాహ్నం 3.00 గంటలనుంచి సాయంత్రం 6.00 గంటలవరకు కొనసాగుతుందన్నారు. జనవరి,1వ తేదిన కథా మహాత్యం ప్రవచనాలు,జనవరి,2వ తేదిన శుక్రాదేవ్ గోస్వామిజీ,పరిక్షిత్ మహరాజ్ జన్మ వృత్తాంతం కథ,జనవరి,3వ తేదిన వరాహ అవతార్ కపిల్ ఉపాఖ్యాయాన్,ధృవ్ చరిత్ర,జనవరి,4వ తేదిన వామన్ అవతార్,శ్రీరామ్ చరిత్ర,శ్రీకృష్ణ జన్మోత్సవం,జనవరి,5వ తేదిన శ్రీకృష్ణ బాల లీలలు,మఖ్ఖన్ చోరి,గోవర్ధన్ లీలా,ఛప్పన్ భోగ్,జనవరి,6వ తేదిన రాస్ లీలా,ఉద్ధవ్ చరిత్ర,శ్రీకృష్ణ రుక్మిణి వివాహం,జనవరి,7వ తేదిన సుధామ చరిత్ర,పరిక్షిత్ మోక్ష్‌కు సంబంధించిన ప్రత్యేకంగా ప్రవచన కార్యక్రమం ఉంటుందన్నారు. శ్రీమద్ భాగవత్ కథ జ్ఞాన మహాయజ్ఞం కార్యక్రమం ముగింపును పురస్కరించుకుని జనవరి,7వ తేదిన



సాయంత్రం 6 గంటలనుంచి రాత్రి 9 గంటలవరకు భక్తులందరికి సామూహిక అన్నదాన కార్యక్రమంనుకూడ చేపడుతున్నట్లు శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్ తెలిపారు. వారం రోజులపాటు కొనసాగే అమృత్ మహోత్సవ్–శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహాయజ్ఞం ప్రవచనాల కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని భగవంతుడికి కృపకు పాత్రులు కావాలని శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్ కోరారు.

## శ్రీఅయ్యప్పస్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃజాంబాగ్‌లోని పూల మార్కెట్‌లోని అయ్యప్పస్వామి శబరి సన్నిధానంలో ఆదివారం శ్రీఅయ్యప్పస్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమం గురుస్వామి నవీన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బజరంగ్ సేనా అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు సంఘం ప్రతినిధులుకల్సి మహాపడి పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి నవీన్ ప్రత్యేకంగా ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావును,రాఘవ,రాజరాం స్వామి,శేఖర్‌స్వామి,శ్రీకాంత్ స్వామి,జతిన్ స్వామిలను ఘనంగా సత్కరించారు. అనంతరం అందరికి తీర్థ,ప్రసాదాలను అందజేశారు.

## అయోధ్య రాముడి సేవలో ప్రముఖులు

**-వీ హెచ్‌పి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు -తలంబ్రాలు ఊరేగింపు**

**-పాల్గొన్న సత్తిరాజు, ప్రీతం రెడ్డి, కట్టా నర్సింగరావు, మహేష్, కొల్లా శంకర్, సుబ్రహ్మణ్యం, సుభాష్, వరలక్ష్మి**



కె పి హెచ్ బి కాలనీ, మేజర్ న్యూస్:అయోధ్య రామయ్య సన్నిధిలో పూజలు నిర్వహించిన తలంబ్రాలు భారతదేశంలోని ప్రతి హిందువుకు చేరాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా అక్కడి నుంచి వచ్చిన తలంబ్రాలను విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో 5వ రోడ్డు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కె పి హెచ్ బి కాలనీలో ఉన్న అన్ని బస్తీల కార్యకర్తలు ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భముగా కట్టా నరసింగరావు మాట్లాడుతూ విశ్వ హిందూ పరిషత్ వారి సూచనల ప్రకారం జనవరి 22న అయోధ్య మందిరంలో విగ్రహాల ప్రాణ ప్రతిష్ట సందర్భంగా అయోధ్య నుంచి వచ్చిన ఈ తలంబ్రాలను జనవరి 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు కె పి హెచ్ కాలనీ 3వ ఫేస్ లో వున్న ప్రతి ఇంటికి తిరిగి హిందూ భక్తులందరికీ పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ శోభాయాత్ర కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ వారితో కలిసి వెంకటేశ్వర బస్తీ ( కేపి హెచ్ బి మూడవ ఫేస్ ) నిర్వాహకులు సత్తి రాజు, కట్టా నరసింగరావు, ఏనూతుల మహేష్ , కొల్లా శంకర్, .రఘురామ్, ప్రీతం రెడ్డి, మాటూరి వరలక్ష్మి, సుభాష్, సుబ్రహ్మణ్యం మరియు హిందూ బంధువులు పాల్గొన్నారు.

## పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం

హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):హైదరాబాద్ మహా నగరానికి తాగునీరు సరఫరా చేస్తున్న కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ఫేజ్ – 1 లోని సంతోష్ నగర్ వద్దనున్న 1600 ఎంఎం డయా ఎంఎస్ గ్రావిటీ మెయిన్ పైపులైనుకు జంక్షన్ పనులు చేపడుతున్నారు. ఎస్ఆర్డీపీలో భాగంగా నల్గొండ – ఓవైసీ డౌన్ ర్యాంప్ అలైన్ మెంట్ లో ఉన్న సంతోష్ నగర్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఫ్లై ఓవర్ పనులకు ఇబ్బందులు కలగకుండా ఈ జంక్షన్ పనులు చేయనున్నారు. ఈ పనులు జనవరి 3వ తారీకు , బుధవారం ఉదయం 6 గంటల నుంచి మరుసటి రోజు అనగా జనవరి 4వ తారీకు, గురువారం ఉదయం 6 గంటల వరకు జరుగుతాయి. కావున ఈ 24 గంటలు కింద పేర్కొన్న రిజర్వాయర్ పరిధిలోని ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది.

★అంతరాయం ఏర్పడు ప్రాంతాలు:

1. ఓ అండ్ ఎం డివిజన్ – 1 : మిరాలం, కిషన్ బాగ్, అల్జుబైల్ కాలనీ.

2. ఓ అండ్ ఎం డివిజన్ 2(A): సంతోష్ నగర్, వినయ్ నగర్, సైదాబాద్, చంచల్ గూడ, ఆస్మన్ గఢ్, యాకుత్ పుర, మాదన్నపేట్, మహబూబ్ మాన్షన్.

3. ఓ అండ్ ఎం డివిజన్ – 2(B) : రియాసత్ నగర్, ఆలియాబాద్.

4. ఓ అండ్ ఎం డివిజన్ – 4 : బొగ్గుల కుంట, అఫ్జల్ గంజ్.

5. ఓ అండ్ ఎం డివిజన్ – 5 : నారాయణ గూడ, అడిక్ మెట్, శివం రోడ్, నల్లకుంట, చిలుకల గూడ. 6. ఓ అండ్ ఎం డివిజన్ 10 (A) దిల్ సుఖ్ నగర్ ప్రాంతం. 7. ఓ అండ్ ఎం డివిజన్ – 20 : బొంగులూరు. 8. ఓ అండ్ ఎం డివిజన్ - 22 : మన్నెగూడ.కాబట్టి పైన పేర్కొన్న ప్రాంతాల వినియోగదారులు నీటిని పొదుపుగా వినియోగించుకోగలరని కోరడమైనది.

## అనారోగ్యంతో మృతి చెందిన ఎల్.ఎన్ నగర్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి ఈశ్వరరావు

**-నేటి ఉదయం పంజాగుట్ట స్మశానవాకిటలో అంత్యక్రియలు**

**-హాజరు కానున్న పలువురు ప్రముఖులు**



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్; సామాజిక వేత్త, యూసుఫ్ గూడా డివిజన్ లక్ష్మి నరసింహ నగర్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ దాసరి ఈశ్వరరావు అనారోగ్యం తో ఆదివారం మృాఎతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతున్న ఈశ్వరరావు హాస్పిటల్ లో ఆదివారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. ఈశ్వర్ రావు కి 6 మంది సంతానం. వీరిలో నలుగురు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు. ఈశ్వరరావు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైత్రి సభ్యులుగా, లక్ష్మి నరసింహ నగర్ ప్రధాన కార్యదర్శి గా, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా బస్తి అభివృద్ధి కి ఎనలేని కృాఎషి చేసారు. యూసుఫ్ గూడా ప్రభుత్వ పాఠశాల పేరెంట్స్ కమిటీ సభ్యులుగా సేవలు అందించారు. సామజిక సేవలు అందిస్తూ బస్తి అభివృాఎద్ధి కి, ప్రజల సంక్షేమం కోసం పాటు పడుతూ ప్రజలను వివిధ అంశాల మీద అవగాహన కల్పిస్తూ వారి అభివృాఎద్ధికి విశేష కృాఎషి చేసారు. ఈశ్వరరావు మృాఎతి పట్ల బస్తి వాసులు, స్థానికులు, ప్రముఖులు సంతాపం తెలియజేసారు. నేటి ఉదయం పంజాగుట్ట స్మశానవాకిటలో ఈశ్వరరావు అంత్యక్రియలు నిర్వహిస్తున్నట్టు ఈశ్వరరావు కుమారుడు దాసరి వేణుగోపాల్ తెలిపారు.

## ఏకలవ్య విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురకుల కృష్ణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃకర్మాన్‌ఘాట్‌లో ప్రతిష్టించిన శ్రీఏకలవ్య మహముని విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఏరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కురకల కృష్ణ,నాగార్జున్,శ్రీనివాస్,డి. కృష్ణశేఖర్, సత్యనారాయణ, రాము, కృష్ణ, రాజు, శ్రీరాములు పాల్గొని ఏకలవ్యుడి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి యువత ఏకలవ్యుడి జీవితాన్ని అధ్యాయనంచేసి,మంచి మార్గంలో పయనించాలన్నారు. ఏకలవ్యుడి జీవిత చరిత్రను రాష్ట్ర ప్రభుత్వ పాఠ్యాంశంలో ప్రచురించాలని వారు కోరారు.

## విభిన్న రంగాల్లో మా పూర్వ విద్యార్థులు రాణిస్తున్నారు

**- ఓక్రిడ్జ్ స్కూల్ ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్**

**- ఘనంగా పూర్వ విద్యార్థుల సమావేశం**



హైదరాబాద్,మేజర్ న్యూస్:ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ (బాచుపల్లి) పూర్వ విద్యార్థులు విభిన్న రంగాలలో రాణిస్తున్నారని, ఇది ఎంతో గర్వంగా ఉందని ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపాల్ బల్జీత్ ఒబెరాయ్ తెలిపారు. ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ బాచుపల్లిలో ప్రారంభ పూర్వ విద్యార్థుల మీట్ 2023 నిర్వహించారు. ఈ సందర్భంగా బల్జీత్ ఒబెరాయ్ మాట్లాడుతూ ఓక్రిడ్జ్ కేవలం పాఠశాల మాత్రమే కాదని, ఇది ఒక మార్గదర్శక శక్తి అన్నారు. ఆలోచనా నాయకులను రూపొందించడం, విలువలను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ అధ్యాపకులు శ్రీధర్ మన్నం మాట్లాడుతూ మా పూర్వ విద్యార్థులు సాధిస్తున్న విజ యాలు ఓక్రిడ్జ్ బాచుపల్లి అధ్యా పకుల అంకితభావానికి, సమిష్టి కృాఎషికి నిదర్శ నమ న్నారు. ఈ సందర్భంగా వీఐటీలో విద్యనభ్యసిస్తున్న ఓక్రిడ్జ్ బాచుపల్లి పూర్వ విద్యార్థి నవ్య కుక్రేజా మాట్లాడుతూ ఈ ఈవెంట్‌లో



భాగం కావడం ఆనందంగా ఉందన్నారు. ఓక్రిడ్జ్ పూర్వ విద్యార్థుల విజయాలను చూడడం స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. ఇది ఓక్రిడ్జ్ అందించే విలువలకు అవకాశాలకు ప్రతిబింబం అన్నారు.

## తలసాని శ్రీనివాస్ యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు



సనత్‌నగర్, మేజర్‌న్యూస్: పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ఎన్నో ఆశలు మరెన్నో ఆశయాలను మోసుకొస్తున్న కొత్త సంవత్సరం 2024 లోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా సనత్ నగర్ నియోజక వర్గ ప్రజలు అందరికీ నూతన సంవత్స రంలో అనుకున్న పనులు నెరవేరి, అన్ని శుభాలు జరగాలని, సుఖ సంతో షాలతో గడపాలని ఆశిస్తూ సనత్ నగర్ నియోజకవర్గ ప్రజలు అందరికీ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

### డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):హైదరాబాద్ నగర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు,కొత్త సంవత్సరంలో రాష్ట్రం మరింతగా వురోగమి ంచాలని, ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ, రాష్ట్రంలో మళ్లీ కరోనా మహమ్మారి వస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ ఆందోళన చెందకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని కోరుతు, నూతన సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యా లతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని నగర ప్రజలకు డిప్యూటీ మేయర్ శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సర శుభాకాంక్షలు

### తెలిపిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్:ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, మహి ళలకు,అభిమానులకు,మీడియా మిత్రు లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎల్.బి.నగర్ శాసనస భ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ సందర్భ ంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ కొత్త సంవత్సరం 2024 ఎల్.బి.నగర్ ప్రజలు అందరు ఆయు,ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఎలాంటి కోపతాపాలకు పోకుండా శాంతియుతంగా ప్రేమను పంచుకో వాలని కోరారు.అలాగే రాబోయే రోజుల్లో ఎల్.బి.నగర్ నియోజకవర్గన్నీ అభివృ ఎద్ధిపథంలో తీసుకొనిపోయే భాగంలో మీరు కూడా సహాయ సహకారాలు అందించాలని కోరారు.నిరంతరం ఎల్.బి.నగర్ అభివృఎద్ధి కోసం కట్టుబడి ఉన్న అని తెలిపారు.మిగిలిపోయిన పనులు అన్ని రాబోయే రోజుల్లో కొత్త ప్రభుత్వం చేస్తుంది అని ఆశిద్దాం.దానికి కావాల్సిన కృ ఎషి,ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు.అలాగే రాబోయే రోజుల్లో నాగోల్ బండ్లగూడా నందు ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం నూతన ఫ్లై ఓవర్,బి.ఎన్.రెడ్డి.నగర్ తెలంగాణ చౌరస్తా వద్ద రోడ్డు వెడల్పు పనులతో పాటు చిన్న చిన్న మార్పులు,సరూర్ నగర్ పోస్ట్ ఆఫీస్ మరియు గాంధీ బొమ్మ వద్ద ట్రాఫిక్ నియంత్రణ పనులు,కొత్తపేట ఒమిని హాస్పిటల్ నుంచి కొత్తపేట గ్రామానికి పోయే రోడ్డు వద్ద ట్రాఫిక్ నియంత్రణ,వనస్థలిపురం రైతు బజార్ వద్ద ట్రాఫిక్ నియంత్రణ మీద తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇవన్నీ ఈ సంవత్సరం శ్రీకారం చుట్టడానికి ప్రణాళికలు చేయడం జరుగుతుందని అన్నారు.

# భవిష్యత్ కోసం మారండి

- రాచకొండ సీపీ సుధీర్ బాబు
- నేరచరిత్రగల రౌడీ షీటర్లలో మార్పు కోసం రాచకొండ పోలీసు వారి కౌన్సిలింగ్
- నేరప్రవృత్తిని వీడే వారి మీద పాజిటివ్ షీట్ ఓపెన్ చేస్తాం



హయత్ నగర్ మేజర్ న్యూస్: రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు నేరచరిత్రగల రౌడీషీటర్లలో మార్పుకోసం ఆదివారం ఎల్బీ నగర్ లోని సీపీ క్యాంపు కార్యాలయంలో కౌన్సిలింగ్ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కమిషనర్ మాట్లాడుతూ గతంలో నేరాలకు పాల్పడిన వారు నేరాలు వీడి ప్రస్తుత సమాజంతో నవజీవనాన్ని గడువుతూ హుందాగా జీవించాలని చెప్పారు. నేరస్తులు తొందరపాటులో నేరాలు చేసినా సరే తప్పు చేయని వారి కుటుంబం కూడా దాని వల్ల ఎన్నో ఇబ్బందులు పడుతుందని తెలిపారు. కౌన్సిలింగ్ కు హాజరైన రౌడీ షీటర్స్ తన పిల్లల భవిష్యత్ ను దృఎష్టిలో పెట్టుకొని మార్పు తెచ్చుకోవాలని, రౌడీ షీటర్ అనే ఓ పదం తమ బిడ్డల భవిష్యత్ కూడా నాశనం చేస్తుందని గుర్తు చేశారు. రౌడీ షీట్ ఉన్నటు వంటి వారు న్యూ ఇయర్ సందర్భంగా తమలో మార్పు తెచ్చుకొని నేరప్రవృఎత్తిని మార్చుకుని సమాజంలో కలవాలని, సాధారణ పౌరుల్లాగా నూతన జీవితం ప్రారంభించాలని సూచించారు. పిల్లలు తమ తల్లిదండ్రులను చూసి ఎదుగుతారని, అందుకని రౌడీషీటర్లు నేరప్రవృఎత్తిని వదలి పిల్లలు మంచిగా ఎదగేలా, హుందాగా జీవించేలా, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేసుకునేలా బాధ్యత వహించాలని అన్నారు. డాక్టర్ బిడ్డలు డాక్టర్ అవుతున్నారని, పోలీస్ ఆఫీసర్ పిల్లలు పోలీస్ ఆఫీసర్ లు అవుతున్నాని, రౌడీ షీటర్స్ పిల్లలు తమ తల్లిదండ్రులను అనుసరిస్తే నేరస్తులుగా తయారు అవుతారని పేర్కొన్నారు. నేర ప్రవృఎత్తిని మార్చుకోవడానికి అవకాశం ఇస్తున్నామని, మార్పు రాకపోతే కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. రౌడీ షీటర్ ఉన్న ప్రతీ ఒక్కరిపై ప్రత్యేక బృఎందాల ద్వారా ప్రత్యేక నిఘా ఉంటుందని, చట్ట వ్యతిరేక పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. భూ కబ్జాలు, ప్రజలను భయపెట్టడం, ఆస్తుల ధ్వంసం వంటి చట్ట విరుద్ధ పనులకు పాల్పడే వారిపై ఉక్కు పాదం మోవుతామని హెచ్చరించారు. మార్పు కోసం ప్రయత్నించే వారికి సమాజ సేవ చేసే అవకాశం కూడా కల్పిస్తామని, పోలీసులు రౌడీ షీటర్ల నుండి కోరుకునేది మార్పు మాత్రమే అని మీ చుట్టు జరిగే నేరాలపై సమాచారం అందించి మాకు సహకరించే వారికి, మార్పు వచ్చిన వారికి పాజిటివ్ షీట్ ఓపెన్ చేస్తామని హామీ ఇచ్చారు. రౌడీ షీట్ రికార్డ్ లో వారు చేసే మంచి పని కూడా ఎంటర్ చేస్తామని, మార్పు పూర్తిగా వస్తే రౌడీ షీట్ తొలగించేందుకు కూడా అవకాశం ఉందని తెలిపారు. గతాన్ని మరచిపోయి మారిన మనసుతో ముందడుగు వేయాలని, అందులో వారి కుటుంబ పాత్ర చాలా ముఖ్యమని పేర్కొన్నారు. జైలులో గడిపే వారికంటే నేరాలకు పాల్పడకుండా సమాజంలో మంచి పౌరులుగా ఉండే వారికి కుటుంబంతో సంతోషంగా గడిపే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ సదస్సుకు హాజరైన రౌడీ షీటర్లు పోలీస్ శాఖ వారు తమలో మార్పు కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం పై తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి డీసీపీ జానకి ధారావత్ ఐపీఎస్, యాదాద్రి డీసీపీ రాజేష్ చంద్ర ఐపీఎస్, ఎస్ఓటీ డీసీపీ -1 గిరిధర్ రావుల ఐపీఎస్, మహేశ్వరం డీసీపీ శ్రీనివాస్ ఐపీఎస్, ఎస్ఓటీ డీసీపీ మురళీధర్, ఎల్బీనగర్ డీసీపీ సాయి శ్రీ తదితరులు పాల్గొన్నారు.





# 'గంధం' ఏ పార్టీలో ఉన్నా 'సుగంధం'

- కాంగ్రెస్ పార్టీలో చేరిన గంధం యేసు రాజు
- నమ్మిన సిద్ధాంతం కోసం పరితపించే గంధం యేసు రాజు
- కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ప్రశంసలతో ముంచెత్తిన మంత్రి తుమ్మల
- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన గంధం యేసు రాజు





కే పి హెచ్ బీ కాలనీ, మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరాడు గంధం యేసు రాజు. గత జిహెచ్ఎంసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ప్రతిష్టాత్మక కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ 114 డివిజన్ నుండి కార్పొరేటర్ గా పోటీ చేసిన గంధం యేసు రాజు రాజకీయ ప్రతి వ్యూహాల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ చేరాడు. అయితే ఇటీవల జరిగిన సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ నియోజకవర్గాన్ని పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించారు. అయినప్పటికీ సైతాన్దిక సిద్ధాంతం ప్రకారం గంధం యేసు రాజు జనసేన అభ్యర్థి గెలువు కోసం విశేషంగా ప్రయత్నించారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన అనుభవం ఉన్న గంధం యేసు రాజును ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరు పెట్టి పిలవడం ఆ పాత మజిలిని గుర్తు చేసుకుంటూ రేవంత్ రెడ్డి తెలంగాణ సీఎం కాగానే గంధం యేసు రాజు పాత గూటికి వెళ్లిపోయారు. కందం యేసు రాజు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం లోని ఆసియాలో అతిపెద్ద కాలనీగా పేరుందిన కే పీ హెచ్ బీ కాలనీలో భారీ ఎత్తున ప్రచారాన్ని నిర్వహించి హాలో మలేషియన్ టౌన్షిప్ సర్కిల్లోని ఫోరమ్ ఆల్ ముందు గల రాజీవ్ గాంధీ సర్కిల్లో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయన చేరిక సందర్భంగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరై గంధం యేసు రాజును కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తూ మెడలో కండువా వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గంధం యేసు రాజు అభిమానులు హర్షద్వానాలతో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గంధం యేసు రాజు మాట్లాడుతూ తాను ఏ రాజకీయ పార్టీలో పని చేసిన సైద్ధాంతిక సిద్ధాంతం ప్రకారం పని చేస్తానని అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీలో తాను చేరుతున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రిగా నియమితులైన రేవంత్ రెడ్డి తను పేరు పెట్టి పిలుస్తారని కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అందుకే తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. పనిలో పనిగా అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ చే రూపొందించిన సరికొత్త స్టెమ్ సెల్ థెరపీకి పేటెంట్

**ఆవిష్కర్తలు సయన్ బసు మరియు వివేక్ సింగ్ కంటి ఉపరితలంపై మూలకణాలను ఉపయోగించి కార్నియల్ మచ్చలు లేదా కార్నియల్ డిస్టెన్షన్ కారణంగా దృష్టి నష్టానికి చికిత్స చేయడానికి పేటెంట్ పొందిన కొత్త థెరపీని ఉత్పత్తి చేస్తారు.**

హైదరాబాద్, మేజర్ న్యూస్: హైదరాబాద్లోని ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ (ఎల్విపిఇఐ) వివిధ రకాల కార్నియల్ వ్యాధుల నుండి దెబ్బతిన్న కార్నియాలను రిపేర్ చేయడానికి ఉపయోగించే ఒక సరికొత్త సెల్ థెరపీకి పేటెంట్ మంజూరు చేయబడింది. పేటెంట్ పొందిన థెరపీ, కంటి ఉపరితలం నుండి ఉద్భవించిన మూలకణాల యొక్క ప్రత్యేకమైన కూర్పును మరియు రెండు గడ్డకట్టే ప్రోటీన్లను ఒకదానికొకటి పొరలుగా ఉపయోగిస్తుంది. ఈ పేటెంట్, పేటెంట్ చట్టం, 1970లోని నిబంధనలకు అనుగుణంగా 20 సంవత్సరాల కాలానికి పేటెంట్ కార్యాలయం, భారత ప్రభుత్వం ద్వారా మంజూరు చేయబడింది. నుండి ఇద్దరు ఆవిష్కర్తలు డాక్టర్ సయన్ బసు మరియు వివేక్ సింగ్లకు పేటెంట్ మంజూరు చేయబడింది. డాక్టర్ సయన్ బసు ప్రొఫెసర్ డి బాలసుబ్రమణియన్ చైర్ ఆఫ్ ఐ రీసెర్చ్; ప్రొఫెసర్ బ్రియాన్ హోల్డెన్ ఐ రీసెర్చ్ సెంటర్ () డైరెక్టర్; మరియు వద్ద సెంటర్ ఫర్ ఓక్యులర్ రీజెనరేషన్ () డైరెక్టర్. డాక్టర్ వివేక్ సింగ్ సుధాకర్ మరియు శ్రీకాంత్ రవి స్టెమ్ సెల్ బయాలజీ లాబొరేటరీ, లో శాస్త్రవేత్త. కార్నియా (కంటి యొక్క పారదర్శక, బయటి పొర) దెబ్బతిన్నప్పుడు మరియు ఇన్ఫెక్షన్ లేదా ప్రమాదాల కారణంగా అపారదర్శకంగా మారినప్పుడు కార్నియల్ మచ్చలు ఏర్పడతాయి. తక్కువ మరియు మధ్య-ఆదాయ దేశాలలో, అంధత్వం మరియు దృష్టి లోపానికి కార్నియా అంధత్వం ఒక ప్రధాన కారణం. కార్నియల్ అంధత్వాన్ని తొలగించడానికి, కార్నియల్ మార్పిడి అవసరం. అయితే మార్పిడి శస్త్రచికిత్స చాలా క్లిష్టంగా ఉంటుంది మరియు జీవితకాల సంరక్షణ అవసరం. ఈ పేటెంట్ పొందిన కూర్పు, కార్నియల్ ఉపరితలాన్ని ఆరోగ్యకరమైన, స్పష్టమైన కణాలతో తిరిగి నింపడానికి వ్యక్తి యొక్క స్వంత లేదా దాత కార్నియల్ మూలకణాలను ఉపయోగించే మార్పిడికి ఆచరణీయమైన ప్రత్యామ్నాయాన్ని అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. 'ఈ పేటెంట్ యొక్క సంభావ్య ప్రభావం శాస్త్రీయ పరిశోధన మరియు విస్తృత ప్రజల అవసరాలు రెండింటికీ ప్రయోజనం చేకూరుస్తుంది' అని డాక్టర్ సయన్ బసు చెప్పారు. 'క్లినికల్ ట్రయల్స్ విజయవంతమైతే, ఈ కణ-ఆధారిత చికిత్స వివిధ కార్నియల్ సెల్ ఆధారిత చికిత్సలో విప్లవాత్మక మార్పులు చేయగలదు.'చికిత్స యొక్క సంభావ్య ప్రభావానికి మరొక ఉదాహరణ కెరాటోకోనస్. ఇది ఒక దీర్ఘకాలిక వ్యాధి. కెరటోకోనస్లో, కార్నియా పలచబడి ఆకారం మారుతుంది, తద్వారా దృష్టి వక్రీకరించబడుతుంది. ఈ పేటెంట్ థెరపీని అమలు చేయడం ద్వారా, కార్నియా ఆకారాన్ని కలిగి ఉండే కనెక్టివ్ ప్రొటీన్ అయిన కార్నియల్ కొల్లాజెన్ను తిరిగి నింపే అవకాశం ఉంది. ఈ టెక్నిక్ ఫలితంగా తిరిగి నింపబడిన కొల్లాజెన్ కార్ని యాను బలోపేతం చేస్తుంది. ఇది కెరాటోకోనస్కు సంభావ్య చికిత్సను అందిస్తుం ది. 'ఈ పేటెంట్ భారతదేశంలో అభివృద్ధి చేయబడిన ప్రపంచ స్థాయి పరిశోధ నలకు నిదర్శనం. ఈ థెరపీ కార్నియల్ వ్యాధి కారణంగా భారతదేశం మరియు ప్రపంచం యొక్క భారాన్ని పరిష్కరి స్తుంది. ఈ చికిత్స జీవితాలను మెరుగుపరిచే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. ఇది త్వరలోనే నిజమవుతు ందని ఆశిస్తున్నాను అని డాక్టర్ వివేక్ సింగ్ చెప్పారు. ప్రస్తుతం ఈ థెరపీ క్లినికల్ ట్రయల్స్లో ఉంది. ఈ ప్రత్యేకమైన 'కణ కూర్పు' ఆధారిత చికిత్స నేత్ర వైద్యం మరియు కణ-ఆధారిత చికిత్స రంగంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.



ఎడిటర్ నోట్స్ పేటెంట్ వివరాలు : పేటెంట్ నెం.: 464537 పేటెంట్ కార్నియా (స్ట్రోమల్ మరియు ఎపిథీలియల్ స్టెమ్ సెల్స్)కు ప్రత్యేకమైన మూలకణాల యొక్క నిర్దిష్ట కలయికను కవర్ చేస్తుంది. ఈ మూలకణాలు పొరలుగా మరియు గడ్డకట్టే ప్రోటీన్లు, త్రోంబిన్ మరియు ఫైబ్రినోజెన్లతో అనుసంధానించబడి ఉంటాయి. స్ట్రోమల్ మరియు ఎపిథీలియల్ స్టెమ్ సెల్స్ అనేవి కార్నియా అంచుపై (కంటిలోని 'నలువు' భాగం అంచున) ఉన్న ఏకశక్తి మూలకణాలు. ఈ మూలకణాలు వివిధ రకాల కార్నియల్ కణాలుగా విభజించడం ద్వారా కార్నియాను సంరక్షణ మరియు పునర్నిర్మించగలవు. ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ: 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 290 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం. గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల నేత్ర ఆరోగ్య పిరమిడ్ నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన నివారణ, చికిత్స మరియు పునరావాసం నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 68 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.

## జనవరి 1 నుంచి ఇంటింటికీ అయోధ్య అక్షింతలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రతి పల్లె, ప్రతి పట్టణంలో జనసంపర్క అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు శ్రీ పండరీనాథ్ , వి.హెచ్.పి రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి గారు, బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు తెలిపారు. జనవరి 1, 2024 నుంచి 15వ తేదీ వరకు (15 రోజులపాటు) జనసంపర్క అభియాన్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రతి హిందువును ఈ మహా యజ్ఞంలో భాగస్వామ్యం చేసేందుకు వ్యవస్థ తయారైందని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పల్లె.. తండా ..గ్రామము.. పట్టణము.. నగరము.. మహానగరాల్లో సైతం అక్షింతలు పంపిణీ చేసి, అయోధ్య రామ మందిర దర్శనానికి ఆహ్వానం పలుకుతున్నట్లు పేర్కొన్నారు. జనవరి 22న అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జయ రామ నామ సంకీర్తన, హనుమాన్ చాలీసా పారాయణం, హారతి ఇచ్చి, దేవి దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి ప్రత్యేక పూజలు చేయాలని హిందూ బంధువులకు వారు పిలుపునిచ్చారు. ఆభాల గోపాలం ఈ మహా యజ్ఞంలో పాల్గొనాలని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ విజ్ఞప్తి చేస్తుంది అని తెలిపారు.

## టి.జి.ఓ.కేంద్ర సంఘం కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం




సిటీబ్యూరో,మేజర్న్యూస్: తెలంగాణ గెజిటెడ్ అధికారుల కేంద్ర సంఘ కార్యవర్గ సమావేశంలో ఆదివారం నాంపల్లి గృహకల్పలోని టి.జి.ఓ.కేంద్ర సంఘం కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు వి. మమత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి,పలు తీర్మానాలను ప్రవేశపెట్టి,ఆమోదించారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నూతన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్రెడ్డి నాయకత్వంలో ఏర్పడ్డ నూతన ప్రభుత్వానికి అభినందనలు,నూతన సంవత్సర శుభకాంక్షలు తెలియజేస్తున్నట్లు టి.జి.ఓ. రాష్ట్ర అధ్యక్షురాలు వి. మమత,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.సత్యనారాయణలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే పలు కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తూ ప్రభుత్వానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తూ ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయడానికి కృషి చేయాలని వారు చెప్పారు. ఉద్యోగుల పెండింగ్ సమస్యలన్నింటిని సానుకూల దృక్పథంతో పరిష్కరించుకోవాలని సంఘం తగిన తీర్మానం చేసిందని,ఇటీవల కొంత మంది సంఘ వ్యతిరేక శక్తులు పత్రికముఖంగా,సామాజీక మాధ్యమాల్లో టి.జి.ఓ. సంఘం వ్యవ స్థాపక అధ్యక్షులు వి. శ్రీనివాస్గౌడ్పైన,టి.జి.ఓ. సంఘం పైన అసత్య ఆరోపణలు,వాస్తవ విరుద్ధ ప్రకటనలను తీవ్రంగా ఖండిస్తూ తీర్మానించడం జరిగిందన్నారు. కొంత మంది వ్యక్తులు టి.జి.ఓ.సంఘం లోగోను అక్రమంగా వాడుతూ టి.జి.ఓ. సంఘం ప్రతిష్టను దిగజారునట్లు మాట్లాడుతూ లోగోను అక్రమంగా వాడటాన్ని తీవ్రంగా ఆక్షేపిస్తున్నట్లు, అట్టి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సమావేశంలో తీర్మానించడం జరిగిందన్నారు. ప్రస్తుతం టి.జి.ఓ. సంఘం కేంద్ర కార్యవర్గ కాల పరిమితి ముగిసినందున నూతన కమిటీని అసోసియేషన్ నిబంధనల ప్రకారం ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించాలనే ఉద్దేశ్యంతో పారదర్శకంగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు ఎన్నికల అధికారిగా ఎం.మోహన్నారాయణ,అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా యాదయ్య గౌడ్లు నియమితులయినట్లు వారు చెప్పారు. ఈ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో టి.జి.ఓ. కేంద్ర సంఘం నాయకులు,వివిధ జిల్లాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# కాలంపై గెలుపు మీదే!!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః ప్రవాహానికి కట్టలు కట్టి సంబరపడ్తాం! కాలం ప్రవాహానికి 'చత్రాలు' బిగించి 'హ్యాపీ న్యూ ఇయర్'అంటూ పండుగ చేస్తాం.కాలం నిత్యయవ్వని కదా.తాజా కదా. ప్రణాళికలు వేసుకుని గమ్యాలను ముద్దాడేందుకు కాలనియమం పెట్టుకుంటాం.కానీ ఏదైనా ఆ క్షణంలోనే మొదలు పెట్టాలి.కాలం ఎవరికోసమో ఆగదు కదా.అప్పుడే ఓ యేడాది చుట్టివచ్చింది కాలమంటే 'అవునా' అని ఆశ్చర్యపోతాం.అనంతంగా ఉన్నప్పుడు ఏదీ మనకు కొత్తగా అన్పించదు. స్ఫూర్తినివ్వదు.భళ్ళున తెల్లారిన రోజును చూసి చిన్నపిల్లాడిలా విస్మయం కాము.ఓ సెల్ఫీనో,కెమెరాలోనో,ఇంటి కిటికీలోనో దృశ్యాలను బంధించి జ్ఞాపకాలుగా మాల కట్టుకుంటాం.మూసలోకి వొంచి ప్రతిదాన్ని ప్రమాణీకరించుకుంటాం.మన హృదయం చిన్నది కదా..అందుకేనేమోదేన్నీ 'పెద్ద'గా ఉన్నప్పుడు మనసుకోకి ఇంకదు! 'జనవరి 1' మైలురాయి పెట్టుకుంటేగాని శుభాకాంక్షలు వెల్లువెత్తవు! ప్రతిక్షణంపుట్టే కాలం మనం తేరుకునేలోపే 'మాయలేడీ'లా గంతులేస్తూ పోతుంది.మాయమవుతుంది.ఎప్పుడూ మనసు తేటగా ఉండదు.వెంటపడే ఉద్యోగాలు,చదువులు,ప్రేమలు ,పనులు బాధ్యతలు మనసును నిశ్చలంగా ఉంచవు. నూరేళ్ళు పట్టుకుని భూమిమీదపడ్డ మనం చైతన్యంగా ఉన్నాలేకున్నా కాలభ్రమణం-బాల్యం,యవ్వనం,వృద్ధాప్యంగా సాగిపోతూనే ఉంటాం.ఈ చిన్నజీవితానికి బోల్డన్ని ఆలోచనల్ని తల కెత్తుకుని అల్లకల్లోలంగా నానా హైరానా పడ్తాం.కానీ ఈ దేహంలో అలజడి చేసే ఆలోచనల చిక్కుముడులు విప్పుకోవాలి.ఈ దేహానికి ఏం కావాలో ఆలోచించాలి.మనం మన చుట్టూ ఉన్న 'సర్కిల్'ను బంధాలను ,దాని లోతును ,మన నిజమైన స్పందనల్ని ,ఆకాంక్షల్ని ఎరుకపర్చుకోవాలి.అసలు 'నాకేమి కావాలి?'అని ప్రశ్నించుకోవాలి. ఈ దేహం,మనసు ఏం కోరుతుంది,దీని తత్త్వం .మంచి ఏమటనేది మనకు మనమే స్పష్టపర్చుకోవాలి.మనం మనతో వుంటే అన్ని సంబంధాల్ని కలుపుకునే మనుషులు..వారి ,ధోరణులపై స్పష్టమైన అంచనా ఉండాలి. అంచనా తప్పినా ,అనుభవాల ద్వారా కొత్త నిర్వచనాల్ని ఇచ్చుకోవాలి.గమ్మతేమంటే అత్యధికం అది ఏ మతమైనా సరే అది మన జీవన విధానం.మన ఆచార వ్యవహారాల్లో మన రక్తంలో అంతర్లీనమైపోతుంది.భౌతిక సాంసారిక జీవనంలో సాగాలనుకోవడం నేడు అధికం.ఒక్కప్పుడు.. సంసారాన్ని,కుటుంబాన్ని వదిలేసి ఆధ్యాత్మికమే లోకంగా వెళ్ళిపోయే జీవితాలు చూసాం. నేడు అంతగా ఆధ్యాత్మికమే లోకంగా వుండే వాళ్ళు తక్కువయ్యారు. కానీ నేడు ఆధ్యాత్మికం ఓ ఫ్యాషన్,వినోదంగా మారింది.కళాత్మకం చేసుకుని వేడుక జరుపుకుంటున్నాం.అలా అన్నప్పుడు గతంలో కంటే నేడే భక్తిభావన ,దైవ ఆరాధన ఎక్కువైందని చెప్పవచ్చు.కానీ అది కేవలం పైపైనే మన జీవితాలపై ప్రభావం చూపుతాయి. ఆధ్యాత్మికంపై ఇప్పటికే ఉన్న భావనలు, భౌతిక జీవితాలు రెండూ వేర్వేరు ప్రపంచాలు,సిద్దాంతాలతో ఉన్నాయి. గమ్మతేమంటే మనం రెండింటిని కలిపేసి చూస్తాం. అలా కాకుండా జీవితాన్ని ఉన్నది ఉన్నట్లుగా చూడాలంటే ఆధ్యాత్మిక విలువలు,వాటి ఆకాంక్షలు భైతిక భౌతిక జీవనానికి వ్యతిరేకం. ఆధ్యాత్మిక భావాలతో భౌతిక జీవితాన్నిజీవించలేం. అది భౌతిక జీవితంలో అంతర్లీనంగా ఉండాలేకాని డామినేట్ చేయకూడదు. వ్యక్తి-కుటుంబం, చదువు, ఉపాధి ,పెళ్ళి ,సంసారం, బంధాల్ని పెంచుకున్నప్పుడు ఓ యుద్ధమే చేయాలి. ఈ యుద్ధంలో లౌక్యమే ప్రధానం. విలువుంటాయి కానీ ఎదుటివారి నుండి వాటిని ఆశించడం సరికాదు. మనం కూడా జీవన యుద్ధంలో బలేపేతంగా తయారవ్వాలి.అన్నింటికి సిద్ధపడి ముందుకు కదలాలి. సమర్ధత పెంచుకోవాలి. లోకంతీరును చూసి బతకడం నేర్చుకోవాలి. ఎదురయ్యే వైఫల్యాలను అధిగమించి విజయాలు సాధించాలి. 'లేదు భౌతిక జీవితం వద్దు యోగి బ్రతేకే కావాలంటే ' ఆ మార్గంలోకి పోవాలి.దానిలోనూ సాధనలోనూ చాలా కష్టం వుంటుంది. ఎంతోకఠోరసాధనతోనే ఆధ్యాత్మిక వికాసం సాధ్యమవుతుంది. అందుకే మన ఆధ్యాత్మికంలో గొప్పవారైన మహనీయుల జీవితాలే ఆదర్శం చివరికి చెప్పేదేమిటంటే 'భౌతిక జీవనం' వర్సెస్ 'ఆధ్యాత్మిక జీవనం'-లో మనం ఎటువైపో స్పష్టంగా తేల్చుకోవాలి.కాలంలో గెలుపుకావాలంటే ఎటువెళ్ళాలో ఎంచుకోవాలి.కాలాన్ని చివరిదాకా చూసే దార్శనికత అలవర్చుకోవాలి.'మోసపోయాం..ఇలా అనుకోలేదు..అరే మిత్రులే మోసం చేసారు..'ఇలా రకరకాల భావోద్వేగాలు వద్దు.జీవితమంటేనే అలా వుంటుంది.ఎదురయ్యే ఆపదల్ని ఊహించుకుని సిద్దపడాలి.లోకంలో మన పయనంలో తారసపే వ్యక్తులు ఇద్దరే-(1).మనల్ని ప్రేమించి ,మనకు సహకరించేవారు.(2).మనల్నినిత్యం ద్వేషిస్తూ లేదా ప్రేమిస్తున్నట్లు నటిస్తూ మనపై పెత్తనం చేయాలనుకునేవారు.మొదటి వారు జీవన సత్యాల్నిచూసి,వాటిని అనుసరిస్తారు. ధనాత్మక భావాల్ని పోగు చేస్తారు. రెండోవారు తమ కోసమే బ్రతికేవారు. వారి మనసెప్పుడు వారి ప్రయోజనం కోసమే

పనిచేస్తుంది.ఇలా వ్యక్తుల్ని వర్గీకరించుకుని మనకు కావాల్సిన ప్రేమించేవారివైపుకే వెళ్ళాలి.ధనం,హోదాలను ప్రేమించే లోకం వైఖర్ని అంచనా వేసుకోవాలి.లోకం విభిన్నంగా ఉంటుంది.విలువల జపం చేస్తూ 'కాలం'కు వెనుకబడవద్దు.కాలంతోపాటు నడుస్తూ కాలాన్ని మనకు అనుకూలంగా మార్చుకోవాలి.నిజమైన దారి ఏదైతే ఉందో అది ఎదుటివారికి లౌక్యంగా అన్పిస్తుంది.ఇది ఓ తమాషా!సత్యాలు అందరికీ తెలుస్తాయి. కానీ ఆచరించే వారే కావాలి.'కాలం'పై 'దౌడు'తీసే సారథులై బ్రతుకుని గెలవాలి..'సమీక్ష'లతో నడిచేదారిని సరిచేసుకుంటూ బంధాలను ప్రేమిస్తూ మన ఘర్షణలే ఆత్మీయుల జీవితాలను బాగు చేసేందుకు సహకరిస్తూ ,ఓ ఆనందకరమైన జీవితాన్ని,బతుకుని ప్రేమిస్తూ సాగాలి.ప్రేమ,చిరునవ్వు,ఇతరుల్ని మనలోకి ఆహ్వానించడం,పడినా లేచిముందుకుసాగడం, అంతర్లీనంగాదైవం,ప్రకృతులపై ఆరాధనపెంచుకోవడమే..ఇలా సాగితే ప్రతిరోజు తాజాగానే వుంటుంది.ఏది ఏమైనా 'హ్యాపీ న్యూ ఇయర్' మిత్రులారా..'ఆల్ ది బెస్ట్:'..కాలంపై గెలుపు మీదే!(తంగెళ్ళపల్లి కనకాచారి)

## మంజూరుచేసిన యూనిట్లను జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃమంజూరు చేసిన యూనిట్లను జాప్యం లేకుండా త్వరగా పూర్తి చేయాలని, టి.ఎస్. ఐపాస్ స్కీంకింద దరఖాస్తు చేసుకున్న యూనిట్లకు 30 రోజుల్లో అనుమతులు మంజూరు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల ప్రొత్సాహక కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగిస్తూ టి.ఎస్. ఐపాస్ స్కీంకింద వివిధ పరిశ్రమల కోసం దరఖాస్తు చేసుకున్న వారి దరఖాసుతలు సంబంధిత శాఖలవద్ద సరైన పత్రాలు సమర్పించనందున పెండింగ్‌లో ఉన్న వాటిపై సమీక్షా నిర్వహించి వాటికి త్వరగా అనుమతులు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఏస్స ఏడు,ఏస్టీ 10,మొత్తం 17 యూనిట్లకు సబ్సిడి మంజూరు చేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రంజి.ఎం. పవన్‌కుమార్,ఏస్సీ కార్పొరేషన ఈ.డి. రమేష్, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజేశ్వరితోపాటు సంబంధిత అధికారలు పాల్గొన్నారు.

## రెయిన్ బో సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఐ.ఏ.ఎస్. మాజీ అధికారి ఆకునూరి మురళి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃరెయిన్ బో సోసైటీ ఆధ్వర్యంలో వెటు బిగిన్ మధురానగర్‌లో జరిగిన రక్తదాన శిబిరం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ.ఎ.ఎస్. మాజీ అధికారి ఆకుమూరి మురళికూడ పాల్గొని, ఆయన ఆధ్వర్యంలో డాల్సేమియా సోసైటీవారు ఈ రక్త సేకరణ కార్యక్రమం నిర్వహించారు. పేద, బాలికలకు కరాటే నేర్పించడం,వీధి బాలల పునరావాసానికి తోడ్పడటంవంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఈ రెయిన్ బో సోసైటీ జనరల్ సెక్రెటరి స్వరూప తదితరులను ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించే సంస్థలు ఎంతో అవసరమని,ఈ సంస్థల స్పూర్తితో ఇలాంటి సేవా సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు.

## మెట్రో పాలిటన్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ ఆధ్వర్యంలో జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమం ప్రారంభం

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః



గౌరవ జాతీయ,రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ వారి ఆదేశాలమేరకు శనివారం నాంపల్లిలోని మెట్రోపాలిటన్ క్రిమినల్ కోర్టు పరిధిలోగల అన్ని కోర్టు ప్రాంగణాల్లో జాతీయ లోక్ ఆదాలత్‌ను ప్రారంభించారు. ఈ ఆదాలత్‌లో రాజీకి ఆమోదయోగ్యమైన 1,65,446 క్రిమినల్ కేసులు,కంపౌండెబుల్ క్రిమినల్ కేసులు,ఏక్సయిజ్ కేసులు,చెక్ బౌన్స్ కేసులు,విద్యుత్ చోరి కేసులు,ఈ-పెట్టి కే సులు,17,69,882 ట్రాఫిక్ ఛలాన్ కేసులు పరిష్కరించబడ్డాయి. ఈ కేసులు పరిష్కరించుటవల్ల కక్షిదారులకు ఊరట లభించింది. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఎస్.ప్రేమావతి పాల్గొని ప్రసంగిస్తూ ప్రతి లోక్ ఆదాలత్‌లో పోలీస్‌వారు,అడ్వకేట్లు కక్షిదారులకు తమ కేసులను పరిష్కరించుకోవడంలో వారి వంతు సహాయ సహకారాలను అందించి లోక్ ఆదాలత్‌ను విజయవంతం చేయవల్సిందిగా కోరుతూ అలాగే ఇక ముందుకూడా కక్షిదారులను ప్రొత్సహించి పెండింగ్‌ల ఉన్న కేసులనుకూడ పరిష్కరించుకునేలా చూడాలని ఆమె చెప్పారు. నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ లోక్ ఆదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవడం అంటే వాది,ప్రతివాది ఇద్దరుకూడా గెలిచినట్టేనని,కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కేసుల గురించి నాంపల్లి కోర్టు,ఇంటిగ్రేటెడ్ కోర్టు ఆవరణలో కక్షిదారుల సౌలభ్యంకోసం మొత్తం 35లోక్ ఆదాలత్ బెంచులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి. రమాకాంత్,మొదటి అదనపు మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి సి.వి.ఎస్.సాయి భూపతి,నాల్గవ అదనపు మెట్రోపాటిటన్ సెషన్స జడ్జి ,మెట్రోపాలిటన్ లీగల్ సర్వీసెస్ ఆథారిటీ కార్యదర్శి కె.వి. చంద్రశేఖర్, జాయింట్ పోలీస్ కమీషనర్ ఎ.వి.రంగనాథ్, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎన్.శ్వేత,ఇతర న్యాయ మూర్తులు, సెక్రెటరి, ఎం.సి.సి.బార్ అసోసియేషన్ సభ్యులు,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



సన్మానం ః కళానిలయం అధినేత ఏ.సురేందర్ పుష్పలత ఆధ్వర్యంలో వైఎస్ఆర్‌మూర్తి,సుంకరి తదితరులు పాల్గొన్నారు. ప్రతిభావంతులను సత్కరించారు. ఈ కార్యక్రమం త్యాగరాయగానసభలో జరిగింది. -ముషీరాబాద్‌మేజర్‌న్యూస్

# బిఎస్సీ నర్సింగ్ కోర్సులో మేనేజ్‌మెంట్ కేటగిరికి నీట్ అర్హత నిబంధనను ప్రభుత్వం తొలగించాలి-నర్సింగ్ విద్యార్థుల డిమాండ్

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బిఏస్సీ నర్సింగ్ కోర్సుల్లో మేనేజ్‌మెంట్ కేటగిరికి నీట్ అర్హత నిబంధనను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలగించి తమకు తగిన న్యాయం చేకూర్చాలని నర్సింగ్ విద్యార్థులు కోరుతున్నారు. ఆదివారం కోఠిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నర్సింగ్ విద్యార్థులు మంజు,భార్గవి,సింధూజ,సృజన,సరితలు మాట్లాడుతూ బిఏస్సీ నర్సింగ్ కోర్సులో 3వేల సీట్లు ఖాళీగా ఉన్నాయని,అడ్మిషన్ల నిబంధనలను సడిలిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన చొరవ తీసుకుని తమకు తగిన న్యాయం చేకూర్చాలని వారు కోరారు. బి.ఏస్సీ నర్సింగ్ కోర్సుల్లో కాళోజీ నారా యణరావు యూనివర్సిటీలో 3వేల సీట్లను భర్తీ చేయడంలేదని,కన్వీనర్ కెటగిరిలో 500 సీట్లు,మే నేజ్‌మెంట్ కెటగిరిలో 2,500 సీట్లు ఖాళీగా ఉన్నా యని వారు తెలిపారు. ఇండియన్ నర్సింగ్ నిబం ధనల ప్రకారం కన్వీనర్,మేనేజ్‌మెంట్ కెటగిరి రెండింటికి ఒకే రకమైన విధానంతో విద్యార్థులకు ఎంసెట్ అర్హతతో జీరో పర్సంటేజీతో చేర్చుకో వడానికి తగిన అర్హతను కల్పిస్తూ సర్క్యులర్‌ను జారీ చేయడం జరిగిందని వారు గుర్తు చేశారు. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీవారు వరంగల్ కన్వీనర్ కేటగిరికి ఏం.సెట్ క్వాలిఫైడ్ జీరో పర్సెంట్ అర్హత కల్పిస్తూ,మేనే జ్‌మెంట్ కేటగిరికి నీట్ తర్వాత నిబ ంధనను ప్రవేశపెట్టిందని వారు ఆవేదనను వ్యక్తం చేశారు. దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రవేశ ప్రమా ణాలు సడలించి నర్సింగ్ విద్యార్థులకు ప్రవేశాలు కల్పించారని వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం నర్సింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు మేనేజ్‌మెంట్ కేటగిరికి నీట్ అర్హతను సడలిం చాలని,లేనిపక్షంలో ఎంతో మంది నర్సింగ్ విద్యా ర్థులు తమ భవిష్యత్తును చేతులారా నాశనం చేసు కున్నవారు అవుతారని వారు ఆవేదనను వ్యక్తం చేశారు.

# 49వ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూనియర్ బాలురు, బాలికల జట్ల ఎంపికలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలుర బాలికలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జట్లకు ఎంపికలు, కాసాని కబడ్డీ అకాడమీ బాచుపల్లి నందు జరుగుతాయని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ కాసాని వీరేష్ ముదిరాజ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపిక పోటీలలో పాల్గొనదలచిన వారు బాలురు 70 కేజీలు, బాలికలు 65 కేజీల లోపు, 20 సంవత్సరాల లోపు (05.02.2004) తర్వాత పుట్టిన వాళ్ళు తమ ఆధార్ కార్డుతో 07.01.2024 తేదీ ఆదివారం ఉదయం పది గంటలకు హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు షకీల్ ఫోన్ నంబర్-7396749998 సంప్రదించగలరని తెలిపారు. ఎంపికైనటువంటి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జూని యర్ బాలుర, బాలికల జట్టు సిద్దిపేట జిల్లా గజ్వేల్ ఐసీసీ గ్రౌండ్, హౌసింగ్ బోర్డ్ కాలనీ 11.01.2024 నుండి 14.01.2024 ల మధ్య నిర్వహించే 49వ అం తర్ జిల్లా కబడ్డీ పోటీలలో ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. మేడ్చల్ మల్కా జిగిరి జిల్లాకు చెందిన జూనియర్ బాలురు, బాలికలు ఈ ఎంపిక పోటీలలో పాల్గొని, తమ ప్రతిభని కనబరిచి 49వ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో పాల్గొని మేడ్చల్ జిల్లాకు ప్రఖ్యాతి తీసుకురావాలని కాసాని వీరేష్ ముదిరాజ్ కోరారు.

# విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాటం

## - ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ఏర్పుల తరంగ్ - మండల కేంద్రంలో ఘనంగా ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మంచాల, మేజర్ న్యూస్ (డిసెంబర్ 31) : విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ఏర్పుల తరంగ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు ఏర్పుల తరంగ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధ్యయనం పోరాటం అనే నినాదంతో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాల కోసం ఎస్ఎఫ్ఐ 1970లో ఏర్పడి విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. దేశంలో అందరికీ సమానమైన విద్య, సమానమైన హక్కులను, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఎస్ఎఫ్ఐ సంఘం పోరాటం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యా విధానంతో అందరికీ నష్టం ఉందన్నారు. చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు అనే నినాదంతో వాటి లక్ష్య సాధనకై పోరాడుతామని శాస్త్రీయమైన విద్యా విధానం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రాజేష్, దినాకర్, టిల్లు, వంశీ విద్యార్థులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## -మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు -12 తర్వాత రోడ్లపై ఎవరు ఉండొద్దు -సీఐ లక్ష్మారెడ్డి

చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 31) ః

న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలని చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ప్రభుత్వం విధించిన నియమనిబంధనలు పాటించి న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే, బైక్‌లపై త్రిబుల్ రైడింగ్ చేస్తూ కేరింతలు కొడుతూ తోటి వారికి ఇబ్బంది కలిగిస్తే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాత్రి 12గంటల తర్వాత రోడ్లపై కేక్‌లు కట్ చేసిన, డీజేలు పెట్టి డ్యాన్సులు చేసిన, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించినా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం ఆస్తులను కానీ, ప్రజల ఆస్తులని కానీ ధ్వంసం చేస్తే వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు నష్టపరిహారం కట్టాల్సి ఉంటుందన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమంలో అసభ్య సందేశాలు, అసభ్య పోటోలు, ఆసభ్య ఆడియోలు పంపినా సహించేది లేదన్నారు. రాత్రి 12గంటల తర్వాత వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులు పిల్లలతో కుటుంబ సమేతంగా ఇళ్లలోనే న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఒక్కరోజు ఆనందానికి భవిష్యత్తు అంధకారం చేసు కోవద్దన్నారు. న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు.



# అయోధ్య రాముడి పూజిత అక్షంతలకు ఘన స్వాగతం పలికిన బండారి లేఅవుట్ కాలనీవాసులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ లోని బండారి లేఔట్ లో అయోధ్య రామ మందిరం నుండి వచ్చిన పూజిత అక్షంతల కలశాన్ని ఊరేగింపుగా తీసుకురావడం జరిగింది. ఈ దైవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరూ మేల తాళాలతో కోలాటం ఆడుతూ జైశ్రీరామ్ అనే నినాదంతో కాలనీలోని పురవీధులలో తిరుగుతూ కాలనీలోని శ్రీ దక్షిణ ముఖ అభయాంజనేయ స్వామి దేవాలయంకు చేరుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ మాట్లాడుతూ అయోధ్య నుండి తీసుకువచ్చిన శ్రీరాముని అక్షం తలను 01 జనవరి 2024 నుండి 15 జనవరి 2024 వరకు ఐదుగురు సభ్యు లతో ఒక బృాఎందంగా ఏర్పడి కాలనీలోని ప్రతి ఇంటికి అందజేయడం జరుగు తుందని అన్నారు. అలాగే మీ సమయాన్ని బట్టి మీ అపార్ట్మెంట్లో గానీ మీ వీధిలో గాని మీ ఏరియాలో గాని ఈ దైవ కార్య క్రమంలో పాల్గొన దలచిన వారు ఆల యంలో గాని శ్రీరామ జన్మభూమి క్షేత్ర ట్రస్ట్ సభ్యులను గాని సంప్రదించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచిన్ మాలిక్, సుబ్బారెడ్డి, సునీల్ మహేశ్వరి, శివ యాదవ్, నరసింహ రాజు, శ్రీనివాస్ పోలిశెట్టి, పడాల వెంకటేశ్వరరావు, హరీష్, ప్రసాద్ రాజు, త్రినాథ్, ప్రసాద్, సుమన్, రూపేష్ దొబ్బె రిపోర్టర్ ప్రసాద్ మరియు పెద్ద ఎత్తున శ్రీరామ భక్తులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల శబరిమల యాత్ర జయప్రదం కావాలి

## బిజెపి మహేశ్వరం ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్



బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 31); గురు స్వాముల ఆశీర్వాదం తీసుకొని, అయ్యప్ప స్వాముల శబరిమల యాత్ర జయప్రదం కావాలని అందెల శ్రీరాములు అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ కార్పొరేషన్ నాదర్గుల్ సహా పలుచోట్ల జరిగిన అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం ఇరుముడి కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, చేవెళ్ల పార్లమెంటు సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని అయ్యప్ప స్వాముల శబరిమల యాత్ర దిగ్విజయం కావాలని ఆకాంక్షించారు. అంతకుముందు ఆయన గురు స్వాముల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాముల కుటుంబ సభ్యులు కాలనీవాసులు స్వచ్ఛందంగా అయ్యప్ప దిగ్విజయంగా సాగాలని కోరుకున్నారు.

# బడంగ్ పేట్ బంజారా అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక

బాలాపూర్ మేజర్ న్యూస్(డిసెంబర్ 31); బడంగ్ పేట్ బంజారా అసోసియేషన్ ఎన్నికల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు.రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ బంజారా అసోసియేషన్ ఎన్నికలు ఇటీవల నిర్వహించారు. బంజారా అధ్యక్షులుగా వర్త్యావత్ రాజేష్ నాయక్, జనరల్ సెక్రటరీగా ఆంగోత్ రాందాస్ నాయక్, ఉపాధ్యక్షులుగా భాజీ సింగ్ నాయక్, సినిమా నాయక్, కోశాధికారిగా నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా రాము ఎన్నిక కావడం జరిగిందన్నారు. నూతనంగా ఏర్పడిన కమిటీకి పాత కమిటీ ధన్యవాదాలు తెలుపుతూ వచ్చే రెండు సంవత్సరాల కాలంలో బంజారా కమ్యూనిటీకి మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రాజేష్ మాట్లాడుతూ... బడంగ్ పేట్ లో మన జాతి సమస్యలను పరిష్కరించి అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతామని హామీ ఇచ్చారు. ఎన్నికలు నిర్వహించిన సభ్యులు డాక్టర్ శంకర్ నాయక్, రామ్మోహన్ నాయక్ గోవర్ధన్ నాయక్ జమ్లా నాయకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. అందర్నీ కలుపుకొని మన జాతి కోసం ఎల్లవేళలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ ఎం సీ బంజారా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.